- aruhi group
www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

మంగళవారం
22-09-2026

సంపుటి : 01 సంచిక : 181 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE181 NAMASTEY MAHAAPRABHA

ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ వైమానిక దాడులు

ముగ్గురు పౌరులు మృతి.. నలుగురికి గాయాలు

- కునార్, పక్తికా ప్రాంతాల్లో బాంబుల వర్షం
- కునార్‌లో ఓ ఇంటిపై దాడి.. ముగ్గురు మృతి
- పక్తికాలో ఇల్లు, దుకాణం ధ్వంసం
- ఉగ్రవాదులే లక్ష్యమన్న పాకిస్తాన్
- 28 మంది ఉగ్రవాదులు హతమైనట్లు పాక్ ప్రకటన
- దాడులను ఖండించిన తాలిబన్లు
- తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరిక
- సరిహద్దు ఘర్షణలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన
- ఏప్రిల్-జూన్‌లో 399 మంది పౌరులకు నష్టం

ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ వైమానిక దాడులు కొనసాగుతున్నాయి. సోమవారం తెల్లవారుజామున కునార్, పక్తిక ప్రావిన్సుల్లో పాక్ దాడులు చేసింది. కునార్‌లో జరిగిన దాడుల్లో ముగ్గురు సాధారణ పౌరులు మృతిచెందగా.. పలువురు గాయపడ్డారు. పక్తికలోని బర్మాల్ జిల్లాలో రఖా, తోర్కండి ప్రాంతాలపై జరిగిన దాడుల్లో ఇల్లు, దుకాణం ధ్వంసమయ్యాయి.
సరిహద్దుల్లో ఉగ్రవాద కార్యకలాపాల నేపథ్యంలోనే దాడులు చేస్తున్నట్లు పాకిస్తాన్ చెబుతోంది. అయితే, పౌర నివాసాలపై దాడులపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పాక్ దాడులను తాలిబన్లు తీవ్రంగా ఖండిస్తూ.. తమ భూభాగాన్ని రక్షించుకుంటామని స్పష్టం చేశారు.

03





03

ఇటలీ స్కూళ్లలో బుర్కా

నికాబ్‌పై నిషేధం

- విదేశీ విద్యార్థులకు కొత్త ప్రవేశ నిబంధనలు
- తల్లిదండ్రులు ఇటలీ భాష నేర్చుకోవడం తప్పనిసరి
- ఇటలీ సంస్కృతి, నిబంధనలను గౌరవించాల్సిందే
- స్కూళ్లు, కాలేజీల్లో విదేశీ విద్యార్థుల సంఖ్యకు పరిమితి
- ముఖం పూర్తిగా కప్పే బుర్కా, నికాబ్‌కే నిషేధం
- హిజాబ్‌పై ఎలాంటి ఆంక్షలు ప్రకటించని మెలోని
- పార్లమెంట్ ఆమోదం తర్వాత 60 రోజుల్లో అమలు
- వచ్చే ఏడాది ఎన్నికల వేళ మెలోని కీలక ప్రతిపాదనలు



హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి

- అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పకడ్బందీగా చేపట్టాలి
- ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయ కనెక్టివిటీపై ప్రత్యేక దృష్టి
- అత్యాధునిక బస్ టెర్మినళ్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలి
- అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్, -21సెప్టెంబర్ (మహాప్రభ).
వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తరహాలో అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారుల అనుసంధానం, ఔటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం, పర్యాటకాభివృద్ధి పనులపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. భారీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో నాణ్యతకు ప్రాధాన్యమిస్తూ పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వరంగల్ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నగరం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించాలని, పనుల నాణ్యతలో లోపాలు లేకుండా ప్రణాళిక, పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు.
వరంగల్ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారించాలని, నగరంలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించడంతో పాటు భవిష్యత్ విస్తరణకు అనుగుణంగా

-మిగతా 3 లో

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లపై బీజేపీ ఫోకస్!

హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్, వరంగల్-ఖమ్మం-నల్గొండపై నజర్

- భారీగా పట్టభద్రుల ఓటర్ల నమోదుకు కమలనాథుల కసరత్తు
- టికెట్ ఆశిస్తున్న నేతలకే ఓటర్ల నమోదు బాధ్యత
- నిరుద్యోగం, ఉద్యోగ నోటిఫికేషన్ల ఆలస్యమే ప్రధాన ఎజెండా
- అభ్యర్థుల ఎంపికపై రాష్ట్ర నాయకత్వానికి సవాల్
- రెండు స్థానాల్లోనూ గెలుపే లక్ష్యంగా పక్కా వ్యూహం
- సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు నోటిఫికేషన్
- నవంబర్ 6 వరకు ఫారం-18 దరఖాస్తుల స్వీకరణ
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా విడుదల
- పాత ఓటర్లూ తప్పనిసరిగా కొత్తగా నమోదు చేసుకోవాల్సిందే
- ఈసారి 7 నుంచి 8 లక్షలకు చేరనున్న పట్టభద్రుల ఓటర్లు
- తెలంగాణలో త్రిముఖ పోరుగా మారనున్న గ్రాడ్యుయేట్ ఎన్నికలు



హైదరాబాద్, -21సెప్టెంబర్ (మహాప్రభ).
తెలంగాణ రాజకీయం మరోసారి పట్టభద్రుల ఎన్నికల వైపు మళ్లింది. 2027 మార్చిలో ఖాళీ కానున్న రెండు కీలక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలైన హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్, ఖమ్మం – నల్గొండ – వరంగల్ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను ఇటీవల ప్రకటించింది. దీంతో ఈ స్థానాల్లో కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా బీజేపీ తీవ్రస్థాయిలో కసరత్తు ప్రారంభించింది. ప్రస్తుతం హైదరాబాద్– రంగారెడ్డి– మహబూబ్‌నగర్ స్థానానికి సురభి వాణీదేవి (బీఆర్ఎస్), వరంగల్– ఖమ్మం– నల్గొండ స్థానానికి తీన్మార్ మల్లన్న (కాంగ్రెస్) ప్రాతినిధ్యం వహిస్తుండగా, వారి పదవీకాలం 2027 మార్చితో ముగియనుంది.

-మిగతా 3 లో



రష్యాలో ఎదురులేని పుతిన్..

- పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం
- పుతిన్‌కు చెందిన యునైటెడ్ రష్యా పార్టీకి భారీ విజయం
- డ్యూమాలో 455 స్థానాలకు ఎన్నికలు.. 355 సీట్లు కైవసం
- యునైటెడ్ రష్యాకు 57.83 శాతం ఓట్లు
- 2021లో 49.8 శాతంగా ఉన్న ఓట్ల శాతం పెరుగుదల
- ఉక్రెయిన్ యుద్ధం తర్వాత జరిగిన తొలి పార్లమెంట్ ఎన్నికలు
- కమ్యూనిస్ట్ పార్టీకి 40 సీట్లు.. 13.8 శాతం ఓట్లు
- ఎల్‌డీపీఆర్‌కు 25 సీట్లు.. 8.99 శాతం ఓట్లు
- న్యూ పీపుల్ పార్టీకి 20 సీట్లు.. 7.96 శాతం ఓట్లు
- మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎల్లా పాంఫిలోవా

ఢిల్లీలో దారుణం..



- ఆరో తరగతి బాలికను బంధించి అత్యాచారం చేసిన టైలర్
- దుకాణంలోకి పిలిచి అఘాయిత్యానికి పాల్పడిన టైలర్
- స్కూల్ వస్తువులు కొనేందుకు బయటకు వెళ్లిన బాలిక
- ఒంటరిగా ఉండటాన్ని గమనించి మాయమాటలతో వల
- ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు విషయం చెప్పిన బాలిక
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- నిందితుడు మక్సూద్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- పోక్సో చట్టం కింద కేసు నమోదు
- వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలింపు

03

జూరాల నీటిపై కేటీఆర్ ఫైర్

నీరు ఉన్నా రైతులకు ఇవ్వడం లేదని ప్రభుత్వంపై విమర్శలు



జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతల అరెస్టు

- 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ వాడింది 28 టీఎంసీలే
- పాలమూరు రైతులకు రేవంత్‌రెడ్డి తొలి శత్రువుగా మారారని వ్యాఖ్య
- జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా ప్రభుత్వానిదే బాధ్యత
- కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్
- కర్ణాటకతో మాట్లాడి 10 టీఎంసీల నీరు తీసుకురావాలని సూచన
- రైతుల కోసం పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరిక
- ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని కేటీఆర్ ప్రకటన
- ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్
- సిరిసిల్లలో 8 వేల ఎకరాల భూముల కబ్జాపై సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్
- తప్పుడు ఆరోపణలు చేస్తే రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్

హైదరాబాద్ -21సెప్టెంబర్ (మహాప్రభ).
జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో

-మిగతా 3 లో

03

అంతరిక్ష రంగంలో

చైనా దూకుడు..

- 45 గంటల్లో నాలుగు రాకెట్ ప్రయోగాలు!
- మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి వరుస ప్రయోగాలు
- ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చెందిన రాకెట్లతో ప్రయోగాలు
- నాలుగు రాకెట్ల ద్వారా కక్ష్యలోకి 30 ఉపగ్రహాలు
- క్వియాన్‌ఫాన్ నెట్‌వర్క్ కోసం 19 ఉపగ్రహాల ప్రయోగం
- మరో భారీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ కోసం 9 ఉపగ్రహాలు
- రాడార్ భూ పరిశీలన కోసం మరో రెండు ఉపగ్రహాలు
- ప్రపంచంలోనే శక్తిమంతమైన ఘన ఇంధన రాకెట్‌గా గ్రావిటీ-1
- అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల పాత్రకు నిదర్శనం
- పునర్వినియోగ సాంకేతికతపై చైనా ప్రత్యేక దృష్టి



రైతులకు రూ.813 కోట్లు వెంటనే చెల్లించాలి

- భూసేకరణ, పునరావాస నిధుల చెల్లింపుల్లో జాప్యం వద్దు
- ప్రభుత్వ ఖాతాల్లోనే నిధులు ఉండటంపై ఉత్తమ్ అసంతృప్తి
- ప్రాజెక్టుల పనులు నిలిచిపోవడంపై అధికారులకు ఆదేశాలు
- భూసేకరణకు రూ.2,504 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- అధికారుల వద్ద రూ.502 కోట్లు.. కలెక్టర్ల వద్ద రూ.311 కోట్లు
- అవార్డులు పూర్తిచేసి పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి
- ఆలస్యమైన పరిహారానికి నిబంధనల ప్రకారం వడ్డీ చెల్లించాలి
- కోర్టు కేసులు, యాజమాన్య వివాదాలపై ప్రత్యేక దృష్టి
- న్యాయనిపుణులతో చర్చించి భూసేకరణ సమస్యలు పరిష్కరించాలి
- చింతపల్లి, పెండ్లిపాక, ఉదయ సముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులపై సమీక్ష

హైదరాబాద్ -21సెప్టెంబర్ (మహాప్రభ).
భూసేకరణ,పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు విడుదల చేసిన రూ.813 కోట్లను జాప్యం లేకుండా సంబంధిత రైతులకు అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. నిధులు విడుదలైనప్పటికీ అవి ప్రభుత్వ ఖాతాల్లోనే ఉండిపోవడం, మరోవైపు భూసేకరణ పూర్తికాక సాగునీటి ప్రాజెక్టులు నిలిచిపో వడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. -మిగతా 3 లో

ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

--అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).
ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు సూచించారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజలనుంచి ఆర్జీలను స్వీకరించారు.
అందులో భూభారతి 36, పెన్షన్లు 10, ఇందిరమ్మ ఇల్లు 10, ఇతర 34 మొత్తం 90 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను శాఖల వారీగా పరిశీలించి పరిష్కారం చూపించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన పద్మ దేవేందర్‌రెడ్డి.



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).
మెదక్ పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ మాయ గంగమని మల్లేశం, మరియు మాయ శ్రీనివాస్ నివాసంలో ప్రతిష్ఠించిన గణనాథుడిని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.అనంతరం మాయ గంగమని మల్లేశం, పద్మ దేవేందర్‌రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కౌన్సిలర్లు దీపక్‌కుమార్, జుబేర్ అహ్మద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో సీసీ రోడ్డు & డ్రైనేజీ పనులకు శ్రీకారం



రామాయంపేట, సెప్టెంబర్ 21 మహా ప్రభ
రామాయంపేట మున్సిపాలిటీ 3వ వార్డులో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.
ఎన్నో సంవత్సరాలుగా రోడ్డు సౌకర్యం లేక స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గారు ఈ సమస్యను శాసనసభ్యులు టైగర్ మైనంపల్లి రోహిత్ రావు గారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య పరిష్కారానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి నేడు పనులను ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గూగులోత్ రవి నాయక్, దాకి శ్యామల స్వామి, కో-ఆప్షన్ మెంబర్లు డెమో యాదగిరి, చింతల రాధా భవాని యాదగిరి, పట్టణ అధ్యక్షుడు చింతల సప్న స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏం శెట్టి అశోక్, సుంకోజి దామోదర్, దండు శివ, అబ్బాస్ నాగేందర్, పార్టీ నాయకులు, కాలనీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

జూరాలపై బీజేపీ ఫోకస్..

– రైతు సమస్యల పరిశీలనకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



కొండా ప్రశాంత్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ ఇంఛార్జ్

దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 21 మహాప్రభ
రైతుల సాగునీటి సమస్యలు, జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల తదితర అంశాలను పరిశీలించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు మంగళవారం జూరాల ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఉదయం 11 గంటలకు ఈ పర్యటన కొనసాగనుంది. రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిస్థితులను తెలుసుకునేందుకు బీజేపీ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని చేపడుతోంది. బీజేపీ పాలమూరు జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డోకూరు పవన్‌కుమార్‌రెడ్డి, కొండ ప్రశాంత్‌రెడ్డి తదితర నాయకులు రామచంద్రరావుతో కలిసి పర్యటనలో పాల్గొననున్నారు. కొత్తకోట, మదనపురం, ఆత్మకూరు మీదుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి బృందం జూరాల ప్రాజెక్టు వద్దకు చేరుకోనుంది. ఈ సందర్భంగా ప్రాజెక్టు పరిధిలోని సాగునీటి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను నాయకులు పరిశీలించనున్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా పదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, మండల బీజేపీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు.

యస్ ఐ ఆర్ --2026పై రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి.
-ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి.
-అక్టోబర్ 25లోపు అన్ని ప్రక్రియలు పూర్తి చేయాలి.
-జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి.



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).
ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో భాగంగా రానున్న 30 నుంచి 40 రోజులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డిలి ఆదేశించారు. సోమవారం, హైదరాబాదు నుంచి ఎస్ఐఆర్--2026 కార్యక్రమంపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఈ వీడియో సమావేశానికి హాజరయ్యారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని సూచించారు. నోటీసులు జారీ చేయడంతో పాటు వాటిపై తదుపరి చర్యలు చేపట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. చివరి నిమిషం వరకు ఫారం-6, 7, 8 దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ముందుగానే పరిష్కరించాలని స్పష్టం చేశారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చిన అభ్యంతరాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, వారి పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.
అక్టోబర్ చివరి వారంలోగా అనామలీస్, ఇతర మ్యాపింగ్‌కు సంబంధించి ఓటర్లకు జారీ చేయాల్సిన నోటీసులు, వాటి పరిష్కార ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు.ఎస్ఐఆర్--2026కు సంబంధించిన అన్ని పనులను అక్టోబర్ 25లోపు పూర్తి చేయాలని, చివరి 10 రోజులను చివరి క్షణంలో అవసరమయ్యే సవరణలు, ఇతర ప్రక్రియల కోసం కేటాయించుకోవాలని ఆదేశించారు.ఫారం-6 సమర్పించే సమయంలో డిక్లరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా అందజేయాలని స్పష్టం చేశారు. ఫారం-6తో పాటు అవసరమైన డిక్లరేషన్, సంబంధిత పత్రాలను సమర్పించేలా అర్హులైన ఓటర్లకు అవగాహన కల్పించాలని సూచించారు.
ఓటర్లకు జారీ చేసే నోటీసులను బీఎల్ఓలు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు. అవసరమైన సందర్భాల్లో బీఎల్ఏలు ఇళ్లను గుర్తించడంలో సహకరించవచ్చని తెలిపారు.
బీఎల్ఏ ద్వారా నోటీసులు పంపిణీ చేసినట్లు గుర్తిస్తే సంబంధిత బీఎల్ఓపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
వయోవృద్ధులు, దివ్యాంగులు, విదేశాల్లో ఉన్న ఓటర్ల తరపున వారి కుటుంబ సభ్యులు విచారణకు హాజరై, సంబంధిత పత్రాలను సమర్పించవచ్చని తెలిపారు. ఈ విషయంపై బీఎల్ఓలు సంబంధిత ఓటర్లకు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన సమాచారం అందించాలని సూచించారు.
బీఎల్ఓ స్థాయిలో ఐదు రోజులకు మించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను జిల్లా కలెక్టర్లు క్రమం తప్పకుండా సమీక్షించాలని ఆదేశించారు.
పెండింగ్ దరఖాస్తులను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం లిజిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
ఎస్ఐఆర్--2026 ప్రక్రియలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.నోటీసుల జారీ, విచారణ, దరఖాస్తుల పరిష్కారం వంటి ప్రతి ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలని, వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మెదక్ ఆర్డీఓ రమాదేవి ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ గఫర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టకాలంలో అండగా నిలిచిన జీఎంఆర్

-ముచ్చింతలలో యాదయ్య కుటుంబానికి పరామర్శ.. ఆర్థిక సాయం
-జ్యోతి దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన ఎమ్మెల్యే



కౌకుంట్ల: మండలం దేవరకద్ర నియోజకవర్గం మహాప్రభ
ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) ముచ్చింతల గ్రామంలో పర్యటించారు. ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన కావలి యాదయ్య కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గౌని సుక్కన్ రెడ్డి సతీమణి కీర్తిశేషులు జ్యోతి దశదిన కార్యక్రమానికి ఎమ్మెల్యే జీఎంఆర్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్ కుమార్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.

ఎల్‌నినో పరిస్థితులపై రైతులకు అవగాహన

-యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు వ్యవసాయ అధికారుల సూచనలు



పెద్దవంగర, సెప్టెంబర్ 21: (మహాప్రభ)
పెద్దవంగర మండలంలోని శంకర్ తండా గ్రామపంచాయతీలో సోమవారం ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని యాసంగి సీజన్‌లో అనుసరించాల్సిన సాగు విధానాలను వ్యవసాయ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా యాసంగిలో వేరుశనగ సాగు చేయనున్న రైతు పొలాన్ని సందర్శించి, పంట నిర్వహణపై రైతులకు సూచనలు అందించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని యాసంగిలో జొన్న, వేరుశనగ, పెసర, మినుములు, వివిధ కూరగాయల వంటి ఆరుతడి పంటలు సాగు చేయడం ప్రయోజనకరమని రైతులకు వివరించారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు యాదవ్, విశ్వశాంతితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు పద్ధతులపై అధికారులను ప్రశ్నించి సూచనలు పొందారు.

గణనాథుడి సేవలో తిరుపతిరెడ్డి.

-భక్తులకు స్వయంగా అన్నం వడ్డించిన కంఠారెడ్డి.



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).
గణేష్ ఉత్సవాల సందర్భంగా మెదక్ పట్టణంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గణనాథుడి దర్శనం కోసం ఏర్పాటు చేసిన మండపాలను కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్ మాయ గంగామణి మల్లేశం ఇంటి వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడిని తిరుపతిరెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం జీకేఆర్ గార్డెన్ వద్ద గల గణేష్ మండలి గణనాథుని, శాంతినగర్ లోని శాంతినగర్ లోని శివశక్తి గణేష్ మండలి, ఫతేనగర్ లోని దత్త సాయి గణేష్ మండలి మండపాలకు చేరుకుని గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానంలో భక్తులతో కలిసి పాల్గొన్న తిరుపతిరెడ్డి.. స్వయంగా భక్తులకు అన్నం వడ్డించడం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేలా కొనసాగాలని ఆకాంక్షించారు.గణనాథుడి ఆశీస్సులతో మెదక్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన కోరుకున్నారు. అనంతరం గణేష్ మండలి సభ్యులు తిరుపతిరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు బట్టి. ఉదయ్ కుమార్, జుబర్ అహ్మద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి. మాజీ ఏడుపాయల చైర్మన్ బాలా గౌడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి సర్పంచ్ అందే కొండల్ రెడ్డి బిఆర్ఎస్వి నాయకులకు గంజి నవీన్,చంద్రమోహన్ గౌడ్, జగదీష్,కిరణ్ గౌడ్,నాగరాజు కిరణ్ గౌడ్,ప్రవీణ్ సాయి, రోహన్,మహేందర్ వివిధ మండపాల గణేష్ మండలి సభ్యులు,సున్నం సతీష్,గొల్ల శ్రీనివాస్,ఇప్ప నారాయణ,లోకమయిన మనోహర్,వెంకగొని సాయి గౌడ్ ,రోహన్ గౌడ్,రిత్విక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి జన్మదినం.... రూ.5వేల నోట్ పుస్తకాల పంపిణీ



రామగిరి,- 21సెప్టెంబర్ (మహాప్రభ).
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలోని రాంనగర్ లోని సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణి చేశారు.ఓసీపీ-3 ఉద్యోగి, పోతనకాలని కి చెందిన పోలు నాగరాజు-మమత ల కుమారుడు రియాన్స్ 4వ జన్మదిన వేడుకలు పాఠశాలలో నిర్వహించారు.నాగరాజు స్నేహితుడు శనిగరపు పోచయ్య సతీమణి మారేపల్లి ఈశ్వరి ఈ పాఠశాలలో హెచ్ఏంగా పనిచేస్తున్నారు.దీనితో నాగరాజు తన కుమారుడి పుట్టిన రోజు సందర్భంగా రూ.5వేల పుస్తకాలను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఏం మారేపల్లి ఈశ్వరి, శనిగరపు పోచయ్య,పాఠశాల ఉపాధ్యాయులు బొడ్డు సతీష్,తదితరులు పాల్గొన్నారు.

ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ వైమానిక దాడులు

- కునార్, పక్తికా ప్రాంతాల్లో బాంబుల వర్షం
- కునార్‌లో ఓ ఇంటిపై దాడి.. ముగ్గురు మృతి
- పక్తికాలో ఇల్లు, దుకాణం ధ్వంసం
- ఉగ్రవాదులే లక్ష్యమన్న పాకిస్తాన్
- 28 మంది ఉగ్రవాదులు హతమైనట్లు పాక్ ప్రకటన
- దాడులను ఖండించిన తాలిబన్లు
- తగిన విధంగా స్పందిస్తామని హెచ్చరిక
- సరిహద్దు ఘర్షణలపై ఐక్యరాజ్యసమితి ఆందోళన
- ఏప్రిల్-జూన్‌లో 399 మంది పౌరులకు నష్టం



ఆఫ్గనిస్తాన్‌పై పాకిస్తాన్ దాడులు కొనసాగుతున్నాయి. ఆఫ్గనిస్తాన్‌పై సోమవారం పాకిస్తాన్ వైమానిక దాడులకు దిగింది. ఈ దాడుల్లో ముగ్గురు మరణించగా, మరికొందరు గాయపడ్డారు. ఆఫ్గనిస్తాన్‌లోని కునార్, పక్తిక ప్రాంతాలపై ఈ దాడులు జరిగాయి. ఇరు దేశాల మధ్య సరిహద్దులో కొనసాగుతున్న తీవ్రవాద కార్యకలాపాల నేపథ్యంలో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు తెలుస్తోంది. సోమవారం వేకువఝామున పాక్ వైమానిక దాడులకు దిగింది.పక్తిక ప్రావిన్స్‌లోని బర్మాల్ జిల్లా, రఖా, తోర్కండి ప్రాంతాలపై రెండు చోట్లా దాడులు జరిగాయి. ఈ దాడుల్లో ఇల్లు, ఒక షాపు ధ్వంసమైంది. కునార్ ప్రావిన్స్‌లో పాక్ జరిపిన దాడుల్లో ముగ్గురు సాధారణ పౌరులు మృతిచెందారు. అయితే, ఈ దాడిపై స్పష్టమైన వివరాలు తెలియలేవు. అయితే, సాధారణ పౌర నివాసాలపై దాడి చేయడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలి కాలంలో ఆఫ్గనిస్తాన్‌పై పాక్ జరుపుతున్న దాడుల్లో వందల మంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోతుండటంపై ఐక్యరాజ్యసమితి అసంతృప్తి వ్యక్తం చేసింది. గత ఏప్రిల్ నుంచి జూన్ వరకు సరిహద్దు వద్ద జరిగిన ఘర్షణల్లో దాదాపు 399 మంది గాయపడ్డారు. వీరిలో 57 మంది మరణించారు. 342 మంది గాయపడ్డారు. బాధితుల్లో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. ఆఫ్గనిస్తాన్ కేంద్రంగా పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగుతున్నాయని పాక్ ఆరోపిస్తోంది. పాకిస్తాన్ దాడులపై తాలిబన్లు కూడా ఘాటుగా స్పందించారు. తమ భూభాగాన్ని రక్షించుకునేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. తమ దేశంలో ఉగ్రవాదుల్ని చేర్చుకుంటున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆఫ్గన్ ఖండించింది.

ఇటలీ స్కూళ్లలో బుర్కా, నికాబ్‌పై నిషేధం

- విదేశీ విద్యార్థులకు కొత్త ప్రవేశ నిబంధనలు
- తల్లిదండ్రులు ఇటలీ భాష నేర్చుకోవడం తప్పనిసరి
- ఇటలీ సంస్కృతి, నిబంధనలను గౌరవించాల్సిందే
- స్కూళ్లు, కాలేజీల్లో విదేశీ విద్యార్థుల సంఖ్యకు పరిమితి
- ముఖం పూర్తిగా కప్పే బుర్కా, నికాబ్‌కే నిషేధం
- హిజాబ్‌పై ఎలాంటి ఆంక్షలు ప్రకటించని మెలోని
- పార్లమెంట్ ఆమోదం తర్వాత 60 రోజుల్లో అమలు
- వచ్చే ఏడాది ఎన్నికల వేళ మెలోని కీలక ప్రతిపాదనలు



ఇటలీ స్కూళ్లలో విద్యా విధానం విషయంపై ఆ దేశ ప్రధాని జార్జియా మెలోని కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా విదేశీ విద్యార్థులకు ప్రవేశం విషయంలో సంచలన ప్రతిపాదన చేశారు. దేశంలోని స్కూళ్లలో బుర్కా, నికాబ్ నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఇటలీ రాజధాని రోమ్‌లో బ్రదర్స్ ఆఫ్ ఇటలీ పేరుతో జరిగిన పార్టీ కార్యక్రమంలో మెలోని దీనిపై ప్రకటన చేశారు. దీని ప్రకారం విదేశీ విద్యార్థులు ఇటలీ స్కూళ్లలో చదువుకోవాలంటే అక్కడి నిబంధనల్ని పాటించాల్సిందే.విదేశాల నుంచి వచ్చిన వారి పిల్లలు స్కూళ్లలో చదవాలంటే.. వారి తల్లిదండ్రులు ఇటలీ సంస్కృతి, భాషను అర్థం చేసుకోవాలి. ఇందుకోసం పేరెంట్స్ ఇటలీ లాంగ్వేజ్ క్లాసులకు హాజరు కావాలి. ఇదే సమయంలో స్కూళ్లలో విద్యార్థులు బుర్కా, నికాబ్ ధరించడాన్ని నిషేధించబోతున్నారు. ఈ ప్రతిపాదనలు పార్లమెంట్‌లో ఆమోదం పొంది, చట్టంగా మారేందుకు కనీసం 60 రోజుల సమయం పట్టే అవకాశం ఉంది. ప్రపంచంలోని 24 ముస్లిమేతర దేశాల్లో ఇప్పటికే బుర్కా, నికాబ్‌లపై నిషేధం అమలవుతోంది. చైనా, ఫ్రాన్స్ దేశాలు ఈ నిబంధనను ఎప్పటినుంచో అమలు చేస్తున్నాయి. వచ్చే ఏడాది ఇటలీ పార్లమెంట్‌కు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమె తాజాగా విద్యార్థులకు సంబంధించి మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవి.. ముఖం కనిపించకుండా చేసే బుర్కా, నికాబ్ వంటివాటిని స్కూళ్లలో నిషేధిస్తారు. ఇవి ఎక్కువగా ముస్లింలు ధరిస్తారు. అయితే, హిజాబ్‌పై మాత్రం ఎలాంటి నిషేధాన్ని ప్రకటించలేదు. అలాగే, విదేశాల నుంచి ఇటలీకి చదువుకోవడానికి వచ్చే విద్యార్థులు ఇటలీ సంస్కృతిని గౌరవించాలి. ఇటలీ భాష నేర్చుకోవాలి. ఇటలీలోని స్కూళ్లు, కాలేజీలలో విదేశీ విద్యార్థుల సంఖ్యకు పరిమితులు విధిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఇటలీ భాష నేర్చుకోవాలి. ఇక్కడి నిబంధనల్ని తప్పనిసరిగా పాటించాలి. వచ్చే ఏడాది ఎన్నికల్లో విజయం సాధించేందుకు.. ఇటలీ ప్రజల్ని ఆకట్టుకునేందుకు మెలోని ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారనే ప్రచారం ఉంది.

రష్యాలో ఎదురులేని పుతిన్..

- పార్లమెంట్ ఎన్నికల్లో ఘన విజయం
- పుతిన్‌కు చెందిన యునైటెడ్ రష్యా పార్టీకి భారీ విజయం
- డ్యూమాలో 455 స్థానాలకు ఎన్నికలు.. 355 సీట్లు కైవసం
- యునైటెడ్ రష్యాకు 57.83 శాతం ఓట్లు
- 2021లో 49.8 శాతంగా ఉన్న ఓట్ల శాతం పెరుగుదల
- ఉక్రెయిన్ యుద్ధం తర్వాత జరిగిన తొలి పార్లమెంట్ ఎన్నికలు
- కమ్యూనిస్ట్ పార్టీకి 40 సీట్లు.. 13.8 శాతం ఓట్లు
- ఎల్‌డీపీఆర్‌కు 25 సీట్లు.. 8.99 శాతం ఓట్లు
- న్యూ పీపుల్ పార్టీకి 20 సీట్లు.. 7.96 శాతం ఓట్లు
- మద్దతుగా నిలిచిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన ఎల్లా పాంఫిలోవా
- డ్యూమాలో మెజారిటీతో పుతిన్ పార్టీ ఆధిపత్యం కొనసాగింపు



ఢిల్లీ
రష్యాలో తనకు తిరుగులేదని అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరోసారి నిరూపించుకున్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో పుతిన్‌కు చెందిన యునైటెడ్ రష్యా పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో పుతిన్ రష్యాలో మరోసారి తన పట్టు నిలుపుకొన్నారు. రష్యాలో గతవారం మూడు రోజులపాటు పార్లమెంటరీ ఎన్నికలు జరిగాయి. సోమవారం ఫలితాలు వెల్లడయ్యాయి.డ్యూమాగా పిలిచే రష్యా పార్లమెంట్‌లో 455 స్థానాలకు ఎన్నికలు జరగగా.. 355 స్థానాల్లో పుతిన్ పార్టీ విజయం సాధించింది. పుతిన్ పార్టీకి మొత్తం 57.83 శాతం ఓట్లు నమోదయ్యాయి. 2021లో జరిగిన ఎన్నికల్లో ఇది 49.8 శాతమే. డ్యూమా.. రష్యా ఫెడరల్ అసెంబ్లీకి చెందిన దిగువ సభ. ఈ సభలో మెజారిటీ ఉంటే ఏకంగా రష్యా రాజ్యాంగాన్నే మార్చే హక్కు ఉంటుంది. తాజా ఎన్నికలు పుతిన్‌కు చాలా కీలకం. ఎందుకంటే.. 2022లో ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత రష్యాలో జరిగిన తొలి ఎన్నికలివి. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పుతిన్‌పై స్థానిక ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందనే ప్రచారం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు పుతిన్‌కు అనుకూలంగా తీర్పు ఇవ్వడం ఆసక్తికరం. దీంతో పుతిన్‌కు రష్యాలో ఇంకా ఆదరణ ఉందని, పెద్దగా వ్యతిరేకత లేదని స్పష్టమైంది. పుతిన్ పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా ఆ పార్టీ ఎన్నికల చీఫ్ ఎల్లా పాంఫిలోవా మాట్లాడారు. తమకు మద్దతుగా నిలిచిన ఓటర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నికల్లో రష్యా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ద రష్యన్ ఫెడరేషన్ (సీపీఆర్ఎఫ్) 40 సీట్లు, 13.8 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచింది. లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ రష్యా (ఎల్డీపీఆర్) 25 సీట్లు 8.99 శాతం ఓట్లతో మూడో స్థానం సాధించింది. తర్వాత ద న్యూ పీపుల్ పార్టీ (ఎన్‌పీపీ) 20 సీట్లు, 7.96 శాతం ఓట్లతో నాలుగో స్థానంలో నిలిచింది.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీట్లపై బీజేపీ ఫోకస్..!

(మొదటి తరువాయి)

ఈ నేపథ్యంలో రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో బాగా జెండా వేయడమే లక్ష్యంగా కమలనాథులు గెలుపు వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. ఈ రెండు ఎమ్మెల్సీ స్థానాలను ఎలాగైనా కైవసం చేసుకోవాలనే పట్టుదలతో బీజేపీ పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది. నిరుద్యోగ సమస్య, ఉద్యోగ నోటిఫికేషన్ల ఆలస్యం, ఉద్యోగులు, ఉపాధ్యాయ వర్గాల డిమాండ్లను ప్రధాన ఎజెండాగా మార్చుకుని ప్రచారం నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు పలువురు నేతలు టికెట్ కోసం ముందుకు వస్తుండటంతో అభ్యర్థుల ఎంపిక బీజేపీ రాష్ట్ర నాయకత్వానికి సవాలుగా మారింది. హైదరాబాద్ – రంగారెడ్డి – మహబూబ్‌నగర్ స్థానంలో గతంలో ప్రాతినిధ్యం వహించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు పేరు తెరపైకి వస్తోంది. వీరితోపాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్వి సుభాష్, ఎస్. మల్లారెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి తదితరులు టికెట్ ఆశిస్తున్నారు. ఇక వరంగల్–ఖమ్మం –నల్గొండ స్థానం టికెట్ రేసులో ప్రకాశ్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, పోరెడ్డి



కిషోర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి తదితర నేతలు ఉన్నారు. ఈ నియోజకవర్గం నుంచి ఇప్పటికే జనసేన పార్టీ మాజీ హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావును తమ అభ్యర్థిగా ప్రకటించడంతో ఇక్కడ పోటీ మరింత ఆసక్తికరంగా మారింది. పట్టభద్రుల ఓట్ల నమోదునే ప్రధాన ఆయుధంగా మలుచుకుని ప్రతి నియోజకవర్గంలో గరిష్ట సంఖ్యలో ఓటర్లను చేర్పించే బాధ్యతను బీజేపీ నాయకత్వం టికెట్ ఆశిస్తున్న నేతలకే అప్పగించింది. ఎలక్షన్ కమిషన్ ప్రకటించిన రోడ్‌మ్యాప్ ప్రకారం ఓటర్ల నమోదు ప్రక్రియ ఈ నెల చివరిలో ప్రారంభం కానుంది. సెప్టెంబర్ 28న ఓటర్ల నమోదు ప్రక్రియకు నోటిఫికేషన్, పబ్లిక్ నోటీసు జారీ కానుంది. నవంబర్ 6ను ఫారం–18 ద్వారా అర్హులైన గ్రాడ్యుయేట్ల నుంచి దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీగా నిర్ణయించారు. నవంబర్ 25న ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితా ప్రచురణ కానుంది. డిసెంబర్ 30న అభ్యంతరాల పరిష్కారం అనంతరం తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది. గతంలో ఓటు హక్కు పొందిన పట్టభద్రులు కూడా పాత జాబితా ఆధారంగా కాకుండా తప్పనిసరిగా కొత్తగా ఫారం–18 సమర్పించి రీ–ఎన్‌రోల్ చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు.
గతంలో దాదాపు 5.3 లక్షల మంది ఓటర్లు ఉండగా, ఈసారి ఆ సంఖ్య 7 నుండి 8 లక్షలకు చేరే అవకాశముందని ఈసీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ తన పట్టు నిలుపుకోవాలని, బీఆర్ఎస్ పాత సీటును దక్కించుకోవాలని ప్రయత్నిస్తుండగా.. మేధావులు, నిరుద్యోగ పట్టభద్రుల మద్దతుతో రెండు స్థానాల్లోనూ జెండా పాతాలని బీజేపీ పట్టుదలతో ఉండటంతో తెలంగాణలో గ్రాడ్యుయేట్ పోరు త్రిముఖ సమరంగా మారనుంది.

జూరాల నీటిపై కేటీఆర్ ఫైర్

(మొదటి తరువాయి)

ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ కేవలం 28 టీఎంసీలు మాత్రమే వాడిందని వివరించారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే రేవంత్ రెడ్డి పాలమూరు రైతులకు మొదటి శత్రువులా తయారయ్యారని అన్నారు. ఎల్‌నినో తరహాలో ఎల్ కాంగో పల్లే ఈ దుస్థితి వచ్చిందన్నారు. రైతుల కోసం వెళ్లిన బీఆర్ఎస్ నేతలను దుర్మార్గంగా పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అరెస్టులతో భయపెట్టలేరని అన్నారు. జూరాల కింద ఒక్క ఎకరం పంట ఎండినా కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత అని చెప్పారు. ప్రభుత్వ వైఖరి మార్చుకోకుంటే పెద్ద ఉద్యమానికి శ్రీకారం చుడతామనీ, ప్రభుత్వ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రాజకీయ ప్రయోజనాలు కాకుండా రైతుల ప్రయోజనాలు ముఖ్యం కావాలని సూచించారు. రైతుల విషయంలో రాజకీయం చేయొద్దని కోరారు. కన్నేపల్లి, నార్లాపూర్ పంపులను వెంటనే ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక ప్రభుత్వంతో మాట్లాడి పది టీఎంసీల నీరు తీసుకొచ్చి పంటలను కాపాడాలని చెప్పారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు అయినా తీసుకోవచ్చని అన్నారు. డ్రామాలు తగవని, భూముల వద్దకు వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని సవాల్ చేస్తే ఇప్పటి వరకు కనీసం స్పందన లేదని అన్నారు. సిరిసిల్ల వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏం చెప్తారని ప్రశ్నించారు. నేతన్నల ఆత్మహత్యలు, రైతుబంధు ఎగ్గొట్టింది వివరిస్తారా?అని ఎద్దేవా చేశారు. సిరిసిల్లలో చేసిన అభివృద్ధిని చూసి కొడంగల్‌లో అమలు చేసేందుకు వస్తున్నారేమోనని అన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సిరిసిల్లలో ఎనిమిది వేల ఎకరాల భూమిని ఎవరు కబ్జా చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే తప్పుడు ఆరోపణలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని కోరారు. అన్ని వర్గాల ప్రజలనూ మోసం చేసిన రేవంత్ రెడ్డి రాజన్న దర్శనం చేసుకుని పాప ప్రక్షాళన చేసుకోవాలని సూచించారు.

రైతులకు రూ.813 కోట్లు వెంటనే చెల్లించాలి

(మొదటి తరువాయి)

ప్రాజెక్టుల పురోగతిపై సోమవారం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి హైదరాబాద్‌లోని బీఆర్.అంబేద్కర్ సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏప్రిల్ ఒకటి నుంచి ఇప్పటివరకు భూసేకరణ, పునరావాసం--పునర్వ్యవస్థీకరణకు సంబంధించి రూ.3,101 కోట్ల విలువైన టోకెన్లు సమర్పించగా, ప్రభుత్వం రూ.2,504 కోట్లు విడుదల చేసినట్లు అధికారులు వివరించారు. ప్రస్తుతం జిల్లా స్థాయిలో చెల్లింపులకు పెండింగ్‌లో ఉన్న రూ.813 కోట్లలో రూ.502 కోట్లు భూసేకరణ అధికారుల వద్ద, మరో రూ.311 కోట్లు జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్నట్లు తెలిపారు. అధికారుల వివరణపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. అవార్డుల ప్రక్రియను పూర్తి చేసి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని ఆదేశించారు.
అవార్డు ప్రకటించిన తర్వాత కూడా పరిహారం చెల్లింపులు ఆలస్యమైన కేసుల్లో నిబంధనల ప్రకారం రైతులకు వడ్డీ చెల్లించాలని ఆదేశించారు. కోర్టు కేసులు, యాజమాన్య వివాదాల కారణంగా నిలిచిపోయిన భూసేకరణ కేసులన్నింటినీ ప్రత్యేకంగా నమోదు చేసి, న్యాయనిపుణులతో చర్చించి వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్లగొండ జిల్లాలోని చింతపల్లి రిజర్వాయర్, పెండ్లిపాక బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, ఉదయ సముద్రం, నెల్లికల్లు ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణలో జాప్యంపై ఆరా తీశారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్‌రాజ్, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, భూసేకరణ కమిషనర్ శివకుమార్‌నాయుడు, జిల్లా కలెక్టర్లు, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు

అంతరిక్ష రంగంలో చైనా దూకుడు..

ఢిల్లీ
అంతరిక్ష రంగం లో చైనా దూకుడు పెంచుతోంది. కేవలం 45 గంటల వ్యవధిలో నాలుగు రాకెట్ల (ఖీశీబతీ =శీఎనవీం) ను విజయవంతంగా ప్రయోగించింది. మూడు వేర్వేరు ప్రయోగ కేంద్రాల నుంచి ఈ ప్రయోగాలు జరిగాయి. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో చేపట్టిన ఈ ప్రయోగాల్లో ప్రభుత్వ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీల రాకెట్లు కూడా ఉన్నాయి. మొదటి ప్రయోగం సెప్టెంబర్ 15న జియుక్వాన్ ఉపగ్రహ ప్రయోగ కేంద్రం నుంచి జరిగింది. ల్యాండ్‌స్పేస్ సంస్థకు చెందిన జుక్యూ–2ఈ రాకెట్ 10 ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. క్వియాన్‌ఫాన్ బ్రాడ్‌బ్యాండ్ మెగా శాటిలైట్ నెట్‌వర్క్ కోసం వీటిని పంపారు. ఈ నెట్‌వర్క్‌లో భవిష్యత్తులో దాదాపు 15 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అదేరోజు షాంఝై సముద్ర తీరంలోని మొబైల్ ప్లాట్‌ఫామ్ నుంచి ఒరియన్‌స్పేస్ గ్రావిటీ–1 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఇది మరో తొమ్మిది క్వియాన్‌ఫాన్ ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. ఘన ఇంధనంతో పనిచేసే ఈ రాకెట్ ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన సాలిడ్ ఫ్యూయల్ రాకెట్‌గా గుర్తింపు పొందింది. మూడో ప్రయోగం హైనాన్ దీవిలోని వెన్‌చాంగ్ కేంద్రం నుంచి జరిగింది. ప్రభుత్వ రంగానికి చెందిన లాంగ్ మార్చ్–12 రాకెట్ తొమ్మిది ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపింది. ఇవి సాట్‌నెట్ పేరుతో ఏర్పాటు చేస్తున్న మరో భారీ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ కోసం ఉద్దేశించినవి. ఇందులో దాదాపు 13 వేల ఉపగ్రహాలను ప్రవేశపెట్టే ప్రణాళిక ఉంది. నాలుగో ప్రయోగంతో ఈ వరుస ముగిసింది. జియుక్వాన్ నుంచి కుయ్‌జౌ–11 రాకెట్ రెండు రాడార్ భూ పరిశీలన ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. మొత్తంగా నాలుగు ప్రయోగాల్లో 30 ఉపగ్రహాలను చైనా కక్ష్యలోకి పంపింది. ఈ నాలుగు ప్రయోగాలు చైనా అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థల పాత్ర పెరుగుతున్న విషయాన్ని కూడా చూపించాయి. అయితే ఈ నాలుగు ప్రయోగాల్లో ఏ రాకెట్ బూస్టర్‌ను తిరిగి భూమికి తీసుకురాలేదు. కాగా జుక్యూ–3, లాంగ్ మార్చ్–10 బీ రాకెట్ల తొలి దశలను విజయవంతంగా ల్యాండ్ చేసి పునర్వినియోగ సాంకేతికతలో చైనా ముందడుగు వేసింది.



హైదరాబాద్ తరహాలో వరంగల్ అభివృద్ధి

(మొదటి తరువాయి)

దానిని అభివృద్ధి చేయాలని చెప్పారు.
మూడు నగరాలకు మెరుగైన అనుసంధానం
ఖమ్మం, వరంగల్, కరీంనగర్ నగరాలను కలుపుతూ మెరుగైన రహదారి అనుసంధానం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వరంగల్ విమానాశ్రయం ప్రారంభమయ్యే నాటికి ప్రధాన నగరాలు, పర్యాటక ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు వేగవంతమైన రవాణా సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు సంబంధించిన రోడ్డు అభివృద్ధి పనులను ముందుగానే పూర్తిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు.
విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తర్వాత వరంగల్ నగరంతోపాటు భద్రకాళి ఆలయం, రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులు, పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సీఎం పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆలయాల పరిసరాల్లో మౌలిక వసతులు, పార్కింగ్, రవాణా, వసతి సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలన్నారు. ఆలయ కమిటీల పనితీరు, నిర్వహణపైనా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని చారిత్రక ఆలయాలు, అటవీ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ టెంపుల్, ఫారెస్ట్ టూరిజం సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా ప్రత్యేక ప్యాకేజీలు, రవాణా సదుపాయాలు, విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ప్రణాళికలు ఉండాలని చెప్పారు.
నగరంలో పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో భారీ బస్ టెర్మినల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. బస్సులతోపాటు ఇతర ప్రజా రవాణా వ్యవస్థలను అనుసంధానించేలా టెర్మినల్ రూపకల్పన ఉండాలన్నారు.
ఁ కాస్మోపాలిటన్ నగరంగా ఎదిగే అవకాశం
ఁ చారిత్రక, సాంస్కృతిక, విద్యా, పారిశ్రామిక ప్రాధాన్యం కలిగిన వరంగల్‌కు కాస్మోపాలిటన్ నగరంగా ఎదిగే అన్ని అవకాశాలున్నాయని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకు అనుగుణంగా రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, ప్రజా రవాణా, పర్యాటకం, ఉపాధి రంగాలను సమన్వయం చేస్తూ దీర్ఘకాలిక మాస్టర్‌ప్లాన్ రూపొందించాలన్నారు. తాత్కాలిక అవసరాలకే పరిమితం కాకుండా రాబోయే దశాబ్దాల్లో నగర జనాభా, ట్రాఫిక్, విస్తరణను దృష్టిలో పెట్టుకుని అధికారులు పనిచేయాలని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

ఢిల్లీలో దారుణం..

- ఆరో తరగతి బాలికను బంధించి అత్యాచారం చేసిన టైలర్
- దుకాణంలోకి పిలిచి అఘాయిత్యానికి పాల్పడిన టైలర్
- స్కూల్ వస్తువులు కొనేందుకు బయటకు వెళ్లిన బాలిక
- ఒంటరిగా ఉండటాన్ని గమనించి మాయమాటలతో వల
- ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులకు విషయం చెప్పిన బాలిక
- పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
- నిందితుడు మక్సూద్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- పోక్సో చట్టం కింద కేసు నమోదు
- వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలింపు



ఢిల్లీ
దేశ రాజధాని ఢిల్లీలో దారుణ ఘటన జరిగింది. ఆరో తరగతి చదివే బాలికను బంధించిన ఒక టైలర్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటన ఢిల్లీ, సదర్ బజార్‌లో ఈ నెల 16న రాత్రి 11.00 గంటలకు జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి. ఈ ప్రాంతంలో కుటుంబంతో కలిసి ఉంటున్న ఒక బాలిక ఆరో తరగతి చదువుతోంది.సెప్టెంబర్ 16న రాత్రి 11.00 గంటలకు స్కూల్‌కు అవసరమైన కొన్ని వస్తువులు కొనేందుకు ఆ బాలిక బయటకు వెళ్లింది. బాలిక వెళ్లే దారిలో ఒక టైలరింగ్ షాపు ఉంది. బాలిక ఒంటరిగా ఉండటం గమనించి ఆ షాపు ఓనర్ కం టైలర్ అయిన మక్సూద్.. బాలికకు మాయమాటలు చెప్పాడు. తన షాపులోకి రమ్మన్నాడు. షాపులోకి వచ్చిన బాలికపై మక్సూద్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం బాలిక షాపు నుంచి ఇంటికి వచ్చిన బాలిక కుటుంబ సభ్యులకు విషయం చెప్పింది. దీంతో వారు సదర్ బజార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు మక్సూద్‌ను అరెస్టు చేశారు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. బాలికను వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనపై విచారణ జరుగుతోందని, నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు.ఁ

MAHAA PRABHA NEWS
ఎడిటోరియల్
తెలుగు దినపత్రిక WWW.MAHAAPRABHA.COM
మంగళవారం 22-09-2026
నమస్తే మహాప్రభ

తొలి దశ ఉద్యమకారుడు నామని సత్యనారాయణకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 21(మహాప్రభ తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు నామని సత్యనారాయణకు దేవరకొండ పట్టణంలో నిర్వహించిన దశదిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని నివాళులర్పించారు. సాయిశివ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులను పరామర్శించి, నామని సత్యనారాయణ సేవలను స్మరించుకున్నారు.

--చోళ్ళేటి భాస్కరాచారి కుటుంబానికి ఎమ్మెల్యే బాలు -నాయక్ పరామర్శ దేవరకొండ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన మాజీ స్వర్ణకారి సంఘం అధ్యక్షుడు చోళ్ళేటి భాస్కరాచారి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా భాస్కరాచారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

---"పాతనబోయిన భారతమ్మ కుటుంబ సభ్యులను ---పరామర్శించిన ఎమ్మెల్యే దేవరకొండ పట్టణంలోని 14వ వార్డుకు చెందిన పాతనబోయిన భారతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమాల్లో మృతుల కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు పున్న వెంకటేశ్వర్లు, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, దొండేటి మల్లారెడ్డి, సన్నాయిల ఉమామహేశ్వర్ యాదవ్, ఆయా వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కాట్రియాల్‌లో మహిళా సంఘ భవనానికి భూమిపూజ



రామాయంపేట, సెప్టెంబర్ 21 మహాప్రభ

రామాయంపేట మండలం కాట్రియాల్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ గుప్తా ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించి పనులు ప్రారంభించారు.

VB-G RAM G (వికసిత్ భారత్ – గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్, గ్రామీణ్) పథకం ద్వారా రూ.10 లక్షల నిధులతో ఈ భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల కార్యకలాపాలకు, సమావేశాలకు ఈ భవనం ఉపయోగపడనుందన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సభావత్ బాబు, సెక్రటరీ ధనలక్ష్మి, పీఆర్ ఏఈ సల్మాన్ ఖాన్, వార్డు సభ్యులు కట్ట చంద్రం, డ్యాగాల బాలయ్య, కాట్రియాల్ సిద్ధారంలు, డ్యాగాల ఎల్లం, డ్యాగాల రాజెల్లు, గొల్ల శ్రీశైలం, కాట్రియాల్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పట్టు పురుగుల పెంపకం ద్వారా రైతులకు రాయితీలు

- పట్టు పరిశ్రమ శాఖ ఏఎస్ఓ బండారు లింగం.



మెదక్ జిల్లా - 21సెప్టెంబర్(మహాప్రభ). పట్టు పురుగుల పెంపకం ఏర్పాటు చేసుకొనుటకు ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ, జనరల్ అభ్యర్థులకు రాయితీలు కలుస్తుందని మెదక్ ఉద్యానవన శాఖ ఏఎస్ఓ బండారు లింగం సోమవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టు పురుగుల పెంపకం షెడ్డుకు ప్రభుత్వం రూ. 4. 5లక్షలు అందించేస్తుందని,అందులో రూ. 2లక్షల 92వేల 500/- సబ్సిడీ ఇస్తుందని,రెండు ఎకరాల మల్బరీ తోట పెంచుటకు రూ. 1లక్ష 20వేలు అందజేస్తుందని, అందులో రూ. 78వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.బిందు సేద్యం((డ్రిప్ ఇరిగేషన్)రూ. 1లక్ష అందిస్తుందని,అందులో రూ. 65వేలు సబ్సిడీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. స్ప్రింక్లరుకు రూ. 80వేలు కాగా, అందులో రూ. 52వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.రన్ గన్ కు రూ. 80వేలు కాగా,52 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. జనరల్ అభ్యర్థులకు పట్టు పురుగుల పరిశ్రమ ఏర్పాటుకు రూ. 4. 5 లక్షలు అందజేస్తుందని, రూ. 2. 25 లక్షల సబ్సిడీ ఉంటుందన్నారు. మల్బరీ తోట పెంచుటకు రూ. 1లక్ష 20వేలు అందజేయగా రూ. 60వేల సబ్సిడీ ఉంటుందన్నారు. బిందు సేద్యం (డ్రిప్ ఇరిగేషన్) ఏర్పాటుకు రూ. 1లక్ష ఇవ్వగా రూ. 50వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. స్ప్రింకర్ కు రూ. 80వేలు ఇవ్వగా,రూ. 40వేలు సబ్సిడీ ఉంటుందన్నారు. రన్ గన్ కు రూ. 80వేలు కాగా 40వేలు సబ్సిడీ ఉంటుందని ఆయన వెల్లడించారు. కిలో పట్టు పురుగుల రేటు జనగామ మార్కెట్ లో రూ. 700/- నుండి 800/- వరకు పలుకుతుందని ఆసక్తి గల రైతులు తమ తమ వ్యవసాయ భూముల్లో పట్టు పరిశ్రమ ద్వారా యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. మరిన్ని వివరాలకు ఏఎస్ ఓ లింగం సెల్ నెంబరు 9676594011ను సంప్రదించాలని ఆయన స్పష్టం చేశారు.

తాడ్వాయి మండల విద్యా వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం

-పాఠశాలల నిర్వహణలో నూతన విధానాలపై అవగాహన



తాడ్వాయి, సెప్టెంబర్ 21 (మహాప్రభ): తాడ్వాయి మండల విద్యా వనరుల కేంద్రంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. మండల విద్యాధికారి రామస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల విద్యా ప్రగతి, ఆన్‌లైన్ కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలుపై పలు అంశాలపై ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణ గ్రాంట్లకు సంబంధించి ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకొచ్చిన 'స్పర్శ్' (System for Payments and Reconciliation Under State Head) కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పాఠశాలలకు మంజూరైన గ్రాంట్లను నిబంధనల ప్రకారం వినియోగించుకోవాలని, సంబంధిత బిల్లులను కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుల ద్వారా మంజూరు చేయించుకోవాలని సూచించారు. పాఠశాలల ఆర్థిక లావాదేవీల్లో నిబంధనలు పాటిస్తూ పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే పాఠశాలల్లో నిర్వహించాల్సిన ఆన్‌లైన్ పనులను ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని సూచించారు. CCE మార్కులు, APAAR జనరేషన్, GP, EP, FP తదితర ఆన్‌లైన్ ప్రక్రియలను వెంటనే పూర్తి చేసి విద్యార్థుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. 'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థి తన తల్లి సహకారంతో ఇంటి వద్ద, వ్యవసాయ క్షేత్రాల్లో లేదా పాఠశాల ప్రాంగణంలో ఒక మొక్కను నాటి సంరక్షించేలా ప్రోత్సహించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడంతో పాటు నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా వారికి కల్పించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై కూడా సమావేశంలో చర్చించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందేలా ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'స్పర్శ్' రిసోర్స్ పర్సన్, దేవకళ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సూర్యప్రకాష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళ్యాణి, సంగారెడ్డితో పాటు మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలమూరు ప్రాజెక్టులపై మాట్లాడే

నైతిక హక్కు కేటీఆర్‌కు లేదు!!

-పదేళ్లు అధికారంలో ఉండి పట్టించుకోలేదు.. నేడు ప్రాజెక్టులపై కేటీఆర్ మాటలా?

-"పాలమూరు--రంగారెడ్డిపై బహిరంగ చర్చకు రండి,90 శాతం పనులు పూర్తయ్యాయనడం అవాస్తవం.

-"పాలమూరు ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి,పెబ్బేరుకు వచ్చి అసలు విషయాలపై మాట్లాడాలి

-ఎమ్మెల్యే మేఘారెడ్డి



వనపర్తి సెప్టెంబర్ 21 (మహాసభ)

పదేళ్లు అధికారంలో ఉన్న సమయంలో పాలమూరు ప్రాజెక్టులను కనీసం ఒక్కరోజైనా సందర్శించని కేటీఆర్.. నేడు పాలమూరు ప్రాజెక్టులపై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సీఎల్పీ మీడియా సెంటర్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం 90 శాతం పూర్తయిందని కేటీఆర్ చెప్పడం విడ్డూరంగా ఉందని మేఘారెడ్డి అన్నారు. గత ప్రభుత్వం సుమారు రూ.27 వేల కోట్లు ఖర్చు చేసినప్పటికీ, దాదాపు 40 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయని, ఇంకా అనేక పనులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరించకుండా 90 శాతం పనులు పూర్తయ్యాయని చెప్పడం ద్వారా రైతులు, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు రావాలి

పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టుపై కేటీఆర్ బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సవాల్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా వ్యవహరించిందని, వివిధ దశల్లో టెండర్లు పిలిచి పనులు చేపట్టిందని ఆరోపించారు. ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలు జరిగాయని ఆయన ఆరోపించారు.

ప్రాజెక్టు కోసం భూసేకరణ, పునరావాసం,

పునరావాస పరిహారం (ఆర్‌అండ్‌ఆర్) ప్రక్రియలను గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని మేఘారెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టు పనులకు నిధులు కేటాయించి, భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు.

ఎన్నికల సమయంలో హడావుడి.. ఆ తర్వాత మోటార్లు నిలిచిపోయాయి

గత ప్రభుత్వ హయాంలో ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టు మోటార్లను ప్రారంభిస్తున్నామంటూ హడావుడి చేశారని ఎమ్మెల్యే విమర్శించారు. 14 నియోజకవర్గాల నుంచి ప్రజలను బిందెలతో తీసుకువచ్చి నీటిని తీసుకెళ్లి పూజలు చేయించారని, అయితే కార్యక్రమం ముగిసిన వెంటనే మోటార్లు నిలిచిపోయాయని ఆరోపించారు. కేవలం ప్రచార ఆర్భాటాలతో పాలమూరు ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు.

పెబ్బేరులో అసలు విషయాలపై మాట్లాడాలి

పెబ్బేరుకు వచ్చిన కేటీఆర్ అసలు విషయాలపై మాట్లాడాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి సూచించారు. మానవపాడు తహసీల్దార్ కార్యాలయాన్ని ఎవరు తగలబెట్టారు, పెబ్బేరు సంత స్థలాలను ఎవరు ఆక్రమించారు, కృష్ణా నది ఇసుకను ఎవరు తరలించారనే అంశాలపై కూడా కేటీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఈ అంశాలను ప్రస్తావించకుండా మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదవడం సరికాదని మేఘారెడ్డి విమర్శించారు.

ప్రజలు ఇప్పటికే తీర్పు ఇచ్చారు

2023 సాధారణ ఎన్నికల నుంచి ఆ తర్వాత జరిగిన పార్లమెంట్, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల వరకు తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి తమ తీర్పును ఇచ్చారని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రసంగాలు చేయడం సరికాదని ఆయన పేర్కొన్నారు.

మెదక్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం

-అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధే లక్ష్యం

-పేదలకు సంక్షేమ పథకాలు.. నియోజకవర్గానికి భారీగా అభివృద్ధి నిధులు

-లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

-మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు.



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).

మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులను తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.సోమవారం మెదక్ పట్టణంలోని మంజీరా గార్డెన్‌లో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు రేషన్ కార్డు ఎంతో కీలకమని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హత కల్పించే ముఖ్యమైన పత్రాల్లో ఇది ఒకటని అన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు.గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో నిర్లక్ష్యం జరిగిందని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో అనేక మంది అర్హులైన పేద కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హత కలిగిన కుటుంబాలను గుర్తించి స్మార్ట్ రేషన్ కార్డులు అందించే ప్రక్రియను చేపట్టిందన్నారు. సంక్షేమ పథకాల అమలులో అర్హత, పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పేద ప్రజలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు తీసుకురావడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.

రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం తదితర రంగాల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

అభివృద్ధి.. సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత

ఇందిరమ్మ రాజ్యంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమంతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే మరోసారి స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కానుగు రాధిక భూపతిరాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్మార్ట్ రేషన్ కార్డు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండ కలెక్టర్ చంద్ర శేఖర్ కు వినతి పత్రం



దేవరకొండ సెప్టెంబర్ 21 (మహా ప్రభ)
ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసి సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలు, మహిళా సమాఖ్య భవన నిధులు, సిసి రోడ్డు నిధులు, అమ్మ ఆదర్శ పాఠశాల బిల్లులు, జీడి పిడి చేసిన కూడా నిధులు విడుదల కావడం లేదని కలెక్టర్ కు వినతి పత్రం అందించమని సర్పంచుల సంఘం అధ్యక్షులు కొర్ర రామ్ సింగ్ తెలిపారు.

ప్రజల గొంతుక డా. సతీష్ యాదవ్‌కు ఘన సన్మానం



వనపర్తి సెప్టెంబరు 21: (మహాప్రభ)
హైదరాబాద్--రంగారెడ్డి జిల్లాల హ్యూమన్ రైట్స్ అధ్యక్షుడు డా. సతీష్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లోని ఎస్ఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పౌర సన్మానం నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన పలువురు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వనపర్తి జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడిన సతీష్ యాదవ్ ప్రస్తుతం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోనూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తూ, అఖిలపక్ష ఐక్యవేదికను విస్తరిస్తూ ప్రశ్నించే గొంతుకగా నిలవడం సంతోషకరమన్నారు. నీతి, నిజాయితీతో ప్రజల కోసం పనిచేయడం అగ్నిపరీక్ష లాంటిదని, దానిని సతీష్ యాదవ్ కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎంఆర్ అధ్యక్షుడు నర్సిరెడ్డి, రిటైర్డ్ రిజిస్ట్రార్ మల్లారెడ్డి, పిచ్చయ్య, రిటైర్డ్ ఆర్మీ అధికారి నాగభూషణం రావు, హుబ్లీ విశ్వనాథం, సత్యనారాయణరాజు, ఆత్మకూరు బద్రీనాథ్, రిటైర్డ్ ఎమ్మార్వో భాస్కర్‌రెడ్డి, యాదగిరి, టీఆర్‌పీ అధ్యక్షుడు విజయ్‌యాదవ్, జలంధర్, మారం మహేందర్, ప్రదీప్, జమ్ముల శ్రీనివాస్, విశ్వనాథ్, కృష్ణారావు, నాగేందర్, రామశర్మ, పేపర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాట్రియల నుండి లక్ష్మాపూర్ వరకు గుంతల రోడ్డుకు మట్టితో మరమత్తులు

-సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్



రామాయంపేట సెప్టెంబర్ 21 మహాప్రభ
రామాయంపేట మండలం కాట్రియాల్--లక్ష్మాపూర్ గ్రామాల మధ్య రహదారి భారీ గుంతలతో అధ్వానంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుపై గుంతలు మరింత పెద్దవిగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను స్థానికులు సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యపై వెంటనే స్పందించిన సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్ ట్రాక్టర్ల ద్వారా మట్టిని తరలించి కాట్రియాల్--లక్ష్మాపూర్ మధ్య సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చించారు. దీంతో వాహనాల రాకపోకలకు కొంతమేర ఇబ్బందులు తగ్గి వాహనదారులకు తాత్కాలిక ఉపశమనం లభించింది. వర్షాల కారణంగా గుంతలు మరింత విస్తరించకుండా ముందస్తుగా మట్టి పోసి రహదారిని సరిచేయడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. అయితే ఇది తాత్కాలిక పరిష్కారమేనని, రహదారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత రోడ్డు మరమ్మతులు చేపట్టి పూర్తిస్థాయిలో బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యపై వెంటనే స్పందించి గుంతలను పూడ్చించిన సర్పంచ్ కొత్త స్రవంతి రాజేందర్‌కు వాహనదారులు, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు!!



వనపర్తి సెప్టెంబర్ 21 (మహాప్రభ)
వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోగల రాజనగరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో కుల వివక్షత కారణంగా స్కావెంజర్ను విధుల నుండి తొలగించిన విషయం గురించి కలెక్టర్ కి విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేసిన ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వనపర్తి మున్సిపాలిటీ రాజనగరం యుపిఎస్ పాఠశాలలో స్కావెంజర్ గా గత పది సంవత్సరాల జీతాలు లేకుండా కరోనా సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేస్తున్న ఎస్సీ కులానికి చెందినటువంటి మహిళను ఎలాంటి కారణాలు లేకుండా కుల వివక్షత కారణంగా విధుల నుండి తొలగించడం జరిగింది. విద్యాశాఖకు సంబంధించిన అధికారులు త్వరగా విచారణ చేయాలని డిమాండ్. త్వరగా ఆమెకు మళ్ళీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లాఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ పక్షాన తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చింతకుంట విశ్వం బాబు, మాదారి భోజరాజు జాతీయ మాలల ఐక్యవేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ద్వారపోగు వెంకటేష్ మరియు కొమ్మవారి మస్తాన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ గంధం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా సలహాదారులు గంధం గట్టయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు

కబడ్డీ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా లక్ష్మణ్ రాతోడ్ ఏకగ్రీవంగా ఎన్నిక



గాంధారి, సెప్టెంబర్ 21:(మహాప్రభ)
కామారెడ్డి జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతనంగా ఏర్పాటయింది. ఆదివారం రోజున తాడ్వాయి మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో, రాష్ట్ర పరిశీలకుల సమక్షంలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా, గాంధారి మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న లక్ష్మణ్ రాతోడ్ ను, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీగా సంగమేష్ వ్యవహరిస్తున్నారు.

వేద మంత్రాలతో గణపతి ఊరేగింపు కార్యక్రమం



మంథని, సెప్టెంబర్ 21(మహాప్రభ)
మంథని పట్టణంలోని గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహా గణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన విగ్నేశ్వరుని నిమజ్జన కార్యక్రమాన్ని భక్తులు సోమవారం వైభవంగా నిర్వహించారు. వేద మంత్రాలతో సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా వినాయక ఊరేగింపు కార్యక్రమం భక్తులను ప్రత్యేకంగా ఆకర్షించింది. భక్తి పాటలతో కొనసాగిన ఈ కార్యక్రమంలో వేద పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ ఒజ్జల గణేష్ శర్మ ఆధ్వర్యంలో వేద విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పాల్గొన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా విరసిల్లుతున్న మంథనిలో చూడముచ్చటగా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం అందరిని ఆకట్టుకుంది. గణపతి నిమర్జనం ఊరేగింపులో మహిళా భక్తులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమంలో మహావాది విజయ్ కుమార్, మహావాది శివ ఆలయ అర్చకులు పల్లి రాము, వేద పాఠశాల విద్యార్థులు కౌండిన్య, శ్రీనందన్, దేవిశ్రీ ప్రసాద్, సుమేద, శ్రీవత్సవ, అశ్విన్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు..

గణనాథుడు మండపం వద్ద ఘనంగా దీపోత్సవం



రామగిరి, సెప్టెంబర్ 21(మహాప్రభ
రామగిరి మండలం కేంద్రంలోని సిద్ధి వినాయక కమిటీ జోన్ 1ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద గణపతి నవరాత్రి ఉత్సవంలో భాగంగా సోమవారం సాయంకాల పూజ అనంతరం మహిళలు వినాయక మండపంలో దీపాలంకరణ చేసి భక్తి శ్రద్దలతో వినాయకుడిని పూజించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు,మహిళలు,పిల్లలు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డా తండాలో పోషణ మాసం ఘనంగా జరిగింది

-సిడిపిఓ. చంద్రకళ



దేవరకొండ సెప్టెంబర్ 21(మహాప్రభ)
సోమవారం దేవరకొండ మండలశీ శేరిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డా తండా అంగన్వాడి కేంద్రం నందు పోషణ మాసం ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకున్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని సిరి,చిరు ధాన్యాలలో గల పోషక విలువల గురించి గ్రామాలలో లభించే మునగా, కరేపాకు, ఆకుకూరలు, కూరగాయల లో ఉండే పోషక విలువల గురించి అవగాహన కల్పించారు ,గర్భిణీ, బాలింతలు ప్రతిరోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి ఆరోగ్య లక్ష్మి భోజనం తీసుకోవాలని తెలియపరిచారు... ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డా పద్మ బలరాం ,సంబంధిత సూపర్వైజర్ డి చిట్టెమ్మ, గ్రామపంచాయతీ సెక్రెటరీ సరిత,ఉప సర్పంచ్ శ్రీను, వార్డ్ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మి, పద్మ, శాంతాబాయి,సుజాత, బంగారి, తల్లులు తదితరులు పాల్గొన్నారు,

దేవరకొండలో కొండా లక్ష్మణ్ బాపూజీ 14 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి.

-సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్.



దేవరకొండ సెప్టెంబర్ 21 (మహాప్రభ)
దేవరకొండ పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొండ లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగినాయి. ఆయన విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, బహుజనుల కోసం, చేనేత కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసినటువంటి యోధుడని, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమాల్లో తన వంతు పాత్రను పోషించినటువంటి గొప్ప నాయకుడు శాసనమండలి, అసెంబ్లీలోను బీసీల కోసం సుదీర్ఘ పోరాటం చేసినటువంటి నాయకుడని కొనియాడారు. ఈయన ఆశయ సాధన కోసం యువత, మహిళలు, విద్యార్థులు బహుజనులు అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ కోటేశ్వరరావు, పున్న వెంకటేష్ నేత, గడ్డం భిక్షమయ్య , పున్న భిక్షమయ్య, అప్పం వీరయ్య, డాక్టర్ భాషా చౌహాన్, భీమగోని శివ గౌడ్, రావిరాల వీరయ్య, పులిజాల శ్రీనివాసులు, వనం మహేష్ ,శివాజీ, పులిజాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నామాని సత్యనారాయణ మృతి బాధాకరం

-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ సెప్టెంబర్ 21(మహాప్రభ)
దేవరకొండ పట్టణానికి చెందిన నామాని సత్యనారాయణ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని సాయిశివ గార్డెన్‌లో నిర్వహించిన సత్యనారాయణ దశదిన కర్మ కార్యక్రమానికి రమావత్ రవీంద్ర కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం సత్యనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని రవీంద్ర కుమార్ ఆకాంక్షించారు. ఆయన వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్,అడ్వకేట్ వనం జగదీశ్వర్,బొడ్డుపల్లి కృష్ణ,పగిడిమర్రి నాగరాజు,భవనీ శ్రీధర్, శేఖర్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ

గాంధారి, సెప్టెంబర్ 21(మహాప్రభ)



మండలం ఎంపీ యూపీఎస్ నేరల్ తండా పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశామని తెలిపారు. గ్రామ సర్పంచ్ రవీందర్, ప్రధానోపాధ్యాయులు దేవుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు లక్ష్మి, సీసీ గొర్రె రాములు, ఉప సర్పంచ్ నెహ్రూ, అంగన్ వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, కాశీనాథ్, దేవిక, నందిని, సూర్యచరణశ్రీ, నిరోషా, రవికాంత్, వార్డు మెంబర్లు ఇందల్ సింగ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

యూసఫ్ పేట ఈశ్వరాలయంలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

-మోదుగాకులలో అన్నప్రసాద వితరణ

-రామాయణం, మహాభారతం పోటీలు



పాపన్నపేట, సెప్టెంబర్ 21:(మహా ప్రభ)
యూసఫ్ పేట గ్రామంలోని ఈశ్వర ఆలయంలో గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక ఉత్సవ వేడుకలు ఎంతో వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో నిర్వహించారు . ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, తీర్థ ప్రసాద వితరణ ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం మనకు సనాతన సాంప్రదాయాన్ని ప్రతిబింబించేలా, ఆరోగ్యకరమైన పద్ధతిలో మోదుగాకులలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా మోదుగాకులలో ప్రసాదం స్వీకరించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.
ఆకట్టుకున్న రామాయణం, మహాభారతం పోటీలు
చిన్నారులకు, యువతకు మన ఇతిహాసాలైనా రామాయణం మహాభారతం గురించి అవగాహన కల్పించేందుకు గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక పోటీలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలకు విశేష స్పందన లభించగా, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు ఉత్సవ సమితి సభ్యులు శాలువాలు జ్ఞాపికలు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఉత్సవ సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. భక్తిశ్రద్ధలతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఉద్దేశంతో మోదుగాకుల్లో అన్నదానం మరియు రామాయణం, మహాభారత పోటీలను నిర్వహించారు. గ్రామ ప్రజలు భక్తుల సహకారంతో ఈ వేడుకలు దిగ్విజయంగా పూర్తయ్యాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

వినాయక మండపాన్ని దర్శించుకున్న జాలేనరసింహారెడ్డి



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 21 (మహాప్రభ)
దేవరకొండ.నల్లగొండ జిల్లా
కేంద్రంలోని,సోమవారంమహాత్మాగాంధీయూనివర్సిటీలోకొలువుదీరినగణనాథుని విద్యార్థుల ఆహ్వానం మేరకు నేడు దర్శించుకొని
ప్రత్యేక.పూజలునిర్వహించిన,జాలేనరసింహారెడ్డిపిఎసిఎస్ చైర్మన్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలపై ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండి సకాలంలో వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో పాడి పంటలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు నరసింహారెడ్డి. ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు
అందించారు.ఈసందర్భంగా
కమిటీసభ్యులునిర్వహించిన.సాంస్కృతికకార్యక్రమాల్లో పాల్గొని విజేతలకు బహుమతులు.అందజేశారు.ఈ కార్యక్రమంలో హరీష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రోహిత్, శ్రీహరి, రోహిత్ రెడ్డి, సురేష్, అభినాద్, దయాకర్, సాయినాథ్, సతీష్, ఆకాష్, దుర్గా ప్రసాద్, గణేష్, భాస్కర్, కిట్టు, రాకేష్, దేవదాసు, లక్ష్మణ్, యూనివర్సిటీ సిబ్బంది విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు

వినాయకుని దర్శించుకున్న దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్.



దేవరకొండ డివిజన్ సెప్టెంబర్ 21 (మహాప్రభ)
కొండమల్లెపల్లి మండలం దోన్యాల గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సోమవారందర్శించుకుని, ప్రత్యేక.పూజలునిర్వహించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.భక్తిభావంతో పాటు.సేవాస్ఫూర్తినిపెంపొందించేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయనిపేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో,సోదరభావంతో నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు.ప్రజలందరూ.ప్రశాంతవాతావరణంలో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని, గణనాథుని ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దాస్రు నాయక్, బొడ్డు గోపాల్ గౌడ్,చెన్నారం సర్పంచ్ రమావత్ తులిసీరామ్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్, పులిరాజు గౌడ్,తదితరులుపాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి!!



వనపర్తి సెప్టెంబర్ 21 (మహాప్రభ)
ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు, వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగ కలెక్టర్ అధికారులకు సూచనలు ఇస్తూ, ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదు దారునికి పంపించటమే కాకుండా ఆన్లైన్ లో పెట్టాలని ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదుకు సంబంధించిన అంశం తమ శాఖ పరిధిలో లేనిది అయితే సంబంధిత శాఖకు లేఖ రాస్తూ పంపించాలని తెలియజేశారు. పరిష్కరించలేని అంశం ఏదైనా ఉంటే పై అధికారులకు పంపించడం లేదా ఏ నిబంధన ప్రకారం పరిష్కారం చేయలేమో ఫిర్యాదు దారునికి తెలియజేయాలి తప్ప తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని సూచించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చి పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం సత్వరం పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. నేటి ప్రజావాణి కార్యక్రమంలో 31 దరఖాస్తులు వచ్చాయి. ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 2 దరఖాస్తులు వచ్చాయి. ఈ-ఆఫీస్ ద్వారానే ఫైళ్ల నిర్వహణ ప్రభుత్వ శాఖల్లో ఫైళ్లను ఆఫ్లైన్ విధానంలో కాకుండా ఈ-ఆఫీస్ ఆన్లైన్ విధానం ద్వారానే కదిలించాలని అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల్లో ఇంకా ఈ-ఆఫీస్ విధానం పూర్తిస్థాయిలో అమల్లోకి రాలేదని, ఆయా శాఖల అధికారులు వెంటనే ఈ విధానాన్ని ప్రారంభించి, ఇకపై అన్ని ఫైళ్లను ఈ-ఆఫీస్ ద్వారానే నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో యాదయ్య, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ శ్రావ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మద్యపాన నిషేధం అమలు చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలి!!

-అక్టోబర్ 2న మద్యపాన నిషేధం కోసం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి!!

-ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జీ కొమ్మవారి మస్తాన్ మాదిగ!!



వనపర్తి సెప్టెంబర్ 21 (మహాప్రభ)
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అక్టోబర్ 2న వనపర్తి కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ఇంచార్జీ కొమ్మువారి మస్తాన్ మాదిగ పిలుపునిచ్చారు.
మద్యపానం వల్ల కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, మహిళలు, యువత, చిన్నారుల భవిష్యత్తు దెబ్బతింటోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు దిశగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మద్యం కారణంగా గృహహింస, రోడ్డు ప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, అప్పుల భారాలు పెరుగుతున్నాయని పేర్కొంటూ గ్రామాలు, పట్టణాల్లో మద్యపాన వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ నిరంతర తనిఖీలు చేపట్టాలని, వ్యసన విముక్తి కేంద్రాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రజల ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, సమాజ శ్రేయస్సును కాపాడే లక్ష్యంతో అక్టోబర్ 2న నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాజీ వనపర్తి జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, గంధం గట్టయ్య మాదిగ కేశపోగు కేశవులు మాదిగ, ఎంఎస్ఎఫ్ వనపర్తి కో-ఇంచార్జీ మీసాల గణేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు పుట్టపాగ అజయ్ మాదిగ, స్టాలిన్ కుమార్ మాదిగ, గంధం రాజా మాదిగ, మహిళా నాయకులు, ఎం ఎం ఎస్ నాయకురాలు ప్రమీల మాదిగ, అనంతమ్మ మాదిగ, రత్నమ్మ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి.

-ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలి.

-జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి: ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్.



మెదక్ జిల్లా -21సెప్టెంబర్ (మహాప్రభ).
ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులు తదితర అంశాలకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి, సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయరాదని, విచారణలోని పురోగతిని ఫిర్యాదుదారులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని ఎస్పీ పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

అల్వాలరెడ్డి పరామర్శించిన దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్.



దేవరకొండ డివిజన్. సెప్టెంబర్ 21 (మహాప్రభ)
చింతపల్లి మండలంలోని సోమవారం.రాయిని గూడెం కి చెందిన అల్వాల్ రెడ్డి . తండ్రి ఇటీవలే స్వర్గస్థులు అయినారు. నివాసం రాయిని.గూడెం లో పరామర్శించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్య రమేష్.ఆయన వెంట బోయినపల్లి రాములు గౌడ్, గోవిందు, శ్రీకాంత్ సంజ్య వెంకటేష్, రమేష్ ఉన్నారు

అటవీ రేంజ్ పరిధిలో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



గాంధారి, సెప్టెంబర్ 21:(మహాప్రభ)
మండలం రేంజ్ పరిధిలోని ఫారెస్ట్ అధికారి వి. రమేష్, ఎఫ్.ఆర్.ఓ, తెలిపిన వివరాల ప్రకారం గండివేట్ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అటవీ శాఖ అధికారులు పట్టుకున్నారు. నజీరేట్ అటవీ ప్రాంతంలో ఇసుక తోలుతున్న సమయంలో పట్టుబడిన వ్యక్తులు:అంగోతు కాలు తండ్రి సేవ్యా, నివాసం గండివేట్ తండా,నేనావత్ శ్రీను తండ్రి కేశ్యా, నివాసం గండివేట్ తండా,నేనావత్ రాజేష్ తండ్రి లస్కర్, నివాసం గండివేట్ తండా, నిందితుల నుండి మూడు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని, ఇలాంటి చర్యలు తీసుకున్నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

గాంధీనగర్‌లో ఘనంగా వినాయకుడి ప్రత్యేక పూజా కార్యక్రమం



దేవరకొండ సెప్టెంబర్ 21(మహాప్రభ)
దేవరకొండ పట్టణంలోని 5వ వార్డులో గాంధీనగర్ చైతన్య స్కూల్ వద్ద కొలువుదీరిన శ్రీ వినాయకుడిని ఢిల్లీ రమేష్ దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నున్సావత్ రెడ్యా నాయక్, షఫీ తదితరులు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.

యాదవ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ

-భక్తులకు ప్రేమతో అన్నసేవ

- గ్రామంలో సేవాభావం చాటిన యాదవ యువత



పెద్దవంగర, సెప్టెంబర్ 21: (మహాప్రభ)
యాదవ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య జరిగింది. కార్యక్రమానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించారు.
ఈ సందర్భంగా అన్నదాత నెమరుగొమ్ముల కావ్య -- వేణుగోపాలరావు దంపతులు అన్నదాన సేవను నిర్వహించి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. సమాజంలో అన్నదానం మహాదానమనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు ఉషయ్య, చంద్రబోస్, బొల్లు వెంకన్న, పాక లింగయ్య, ఐలయ్య, సర్గం నాగయ్య, సింగిటపు మల్లయ్య, పాక ఉషయ్య, బీరన్న, పల్లె దేవయ్య, మేకల రవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.
యాదవ యూత్ చేపట్టిన ఈ అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గ్రామస్థులు అభినందించారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం.

- పెద్దవంగరలో మండల ప్రజావాణి నిర్వహణ

-వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీల స్వీకరణ

--- శాఖల వారీగా చర్యలకు అధికారుల హామీ



పెద్దవంగర, సెప్టెంబర్ 21: (మహాప్రభ)
ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ప్రజావాణి నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలు, వినతులను అధికారులకు సమర్పించారు.
ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వినోద్ కుమార్, వివిధ శాఖల అధికారులు, గ్రామ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతే సేవ.. చిన్నవంగర కేజీబీవీలో అవగాహన కార్యక్రమం

-పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యకరమైన సమాజానికి పునాది: అధికారులు



పెద్దవంగర, సెప్టెంబర్ 21: (మహాప్రభ)
స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛతే సేవ" అవగాహన కార్యక్రమాన్ని పెద్దవంగర మండలంలోని చిన్నవంగర కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యక్తిగత పరిశుభ్రత, పాఠశాల పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, వ్యర్థాల సరైన నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అధికారులు సూచించారు.
కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, కేజీబీవీ ప్రధానోపాధ్యాయురాలు శ్రావంతి, డీఆర్‌డీఏ అధికారి రవికుమార్, పంచాయతీ కార్యదర్శి అజయ్, జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు మహేందర్ పాల్గొని విద్యార్థినులకు స్వచ్ఛత ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినులు పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేసి, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ



మంథని,సెప్టెంబర్ 21: (మహాప్రభ)
మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో గల ఎంపిపిఎస్ పాఠశాల విద్యార్థులకు సోమవారం సర్పంచ్ దండవేన సంధ్య బానేష్ పాఠశాల యూనిఫాంలు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలలో చదువుకునే విదార్థిని విద్యార్థులకు యూనిఫాంలు అందజేసే ప్రక్రియను గ్రామంలోని డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించే విధంగా మహిళలు విఒఓబిల ద్వారా ఈ యూనిఫామ్ లు అందివ్వడం సంతోషకరమన్నారు. మహిళలకు ఉపాధి అవకాశం కల్పిస్తున్న ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు గ్రామంలోని మహిళల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, చంద్రశేఖర్, సిఎలు కుంట భూలక్ష్మి, నీరటి రాధ, కొప్పుల రమాదేవి గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

రైతులను ఆగం చేయొద్దు

-మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

-చేతులు జోడించి మొక్కుతున్నా....రైతులను ఆగం చేయొద్దు ఆదుకోండి.

-జూరాలలో పూలు జల్లి ఆర్భాటం చేశారు.....రైతుల చెవులలో పూలు పెట్టారు.

-అక్రమ అరెస్టులతో రైతుల ఆక్రోశాన్ని ఆపలేరు.



-21సెప్టెంబర్ (మహాప్రభ).
పాలమూరు రైతాంగానికి జూరాలలో నీటి లభ్యత ఉన్నా సాగుజాలలు అందించలేని ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ జూరాల ముట్టడికి వెళు తున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని వారి వ్యవసాయ క్షేత్రంలో నిర్బంధంలోకి తీసుకొని వనపర్తి ఇంటికి పోలీస్ అధికారులు తరలించి గృహనిర్బంధం చేశారు.
పోలీసుల అక్రమ అరెస్టులను నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ మమల్ని నిర్బంధించిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.
అనంతరం పత్రికా సమావేశంలో నిరంజన్ రెడ్డి మాట్లాడారు.
నిరంజన్ రెడ్డి ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు.
నన్ను వ్యవసాయ క్షేత్రంలో నిర్బంధంలోకి తీసుకొని వనపర్తి ఇంటికి తరలించారు.
బి.ఆర్.ఎస్ నాయకుల హౌస్ అరెస్టు
నీటి లభ్యతపై ప్రభుత్వానికి అవగాహన లేదు.
రైతుల కోసం పోరాడుతున్న మమ్మల్ని అరెస్టు చేయడం శోచనీయం. సి ఈ తో మాట్లాడం జరిగింది 8.4టి.ఏం.సి ల నీటి లభ్యత ఉంది.
శ్రీశైలం ప్రాజెక్టులో నుండి తాగు నీటి కోసం కేవలం 9టి.ఏం. సిలు అవసరం.
జూరాల నుండి తాగు నీటి కోసం అలంపూర్,గద్వాల 1.5టి.ఏం.సి నీళ్లు అవసరం.
జూరలలో 9టి.ఏం.సి ల నీళ్లు ఉన్నాయి తాగు నీటికి 2టి.ఏం.సి లు పోను మిగతా 7టి.ఏం.సి ల నీళ్లు రైతులకు ఇవ్వాలని డిమాండ్.

కృష్ణా రావు,శ్రీహరి నియోజకవర్గాలలో వరి ఎక్కువ వేశారు.
రైతులకు అవగాహన కల్పించకుండా ....
ఆటలాడుతున్న ప్రభుత్వం.
కాలం తెచ్చిన కరువు కాదు ....రేవంత్ తెచ్చిన కరువు.కలెక్టర్,అధికారులు,పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు.ముఖ్యమంత్రి చేతకాని తనంతో రైతులు ఆగం.
నేను చెప్పేది వాస్తవం అవాస్తవం అయితే అరెస్టు చేసుకోండి.నికరంగా ఉన్న 6టి.ఏం. సి ల నీళ్లు ఆరుతడి పంటలకు ఇవ్వండి.
తాగు నీటి పేరు చెప్పి రైతులను ముంచుతారా.
సాగుకు జలాలు అందించే అవకాశం ఉంది.
చేతులు ఎత్తి మొక్కుతున్నా రైతులను ఆదుకోండి.
ఆలమట్టిలో 150టి.ఏం. సిల నీళ్లు అందుబాటులో ఉన్నాయి.
ఆలమట్టి నుండి సాగు నీళ్లు తెచ్చుకొనే అవకాశం ఉన్నా ప్రభుత్వం అలసత్వం చేస్తున్నారు.
సర్కార్ లెక్క ప్రకారం జూరాల వరద నీళ్లు 244టి.ఏం.సిల వచ్చాయి.
మన తొలి ప్రాజెక్టు జూరాల నుండి కేవలం 18టి.ఏం.సి లు వాడుకున్నాము.
రైతులను హరిగోస పెడితే మిమ్మల్ని సమాధి కట్టడం ఖాయం.
కరెంటు కోతలతో మోటర్లు రిపేర్ అవుతున్నాయి.
పూలు జల్లి ఆర్భాటం చేశారు ....రైతుల చెవులలో పూలు పెట్టారు.
ఒకనాడు నీళ్లు లేక,కరెంటు లేక ,సాగు జలాలు లేక రైతులు ఆగం అయితే తెలంగాణ పుట్టింది.
పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ అరెస్టులు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు.
సిగ్గు,శరం ఉంటే రైతులకు సాగు నీళ్లు ఇవ్వండి.
ఒక్క ఎకరం ఎండిన మీ బతుకులు ఎండుతాయి.
పాలమూరు ప్రజాప్రతినిధులు సిగ్గుపడాలి.
శ్రీశైలం జలాలు 670కిలో మీటర్ల దూరం ఉన్న కుప్పంకు తరలుతున్నాయి.
ఆంధ్రా ప్రయోజనాల కోసం రేవంత్ తాపత్రయం.
చంద్రబాబు ఏజెంట్ ఆదిత్య నాథ్ దాసు మనకు సలహాదారుగా పెట్టుకోవడం ధారణం.
తెలంగాణ జల హక్కుల మీద జరుగుతున్న దాడి.
లక్షలాదిగా రైతులతో కదులుతాం మా హక్కులు కాపాడుకుంటాం.

జూరాలలో 8.5 టీఎంసీలు ఉన్నా సాగునీరు ఎందుకు ఇవ్వడం లేదు?

రైతులను ఆదుకునే వరకు బీఆర్ఎస్ పోరాటం..
మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



దేవరకద్ర నియోజకవర్గం సెప్టెంబర్ 21 మహాప్రభ
భూత్పూర్: జూరాల ప్రాజెక్టులో 8.5 టీఎంసీల నీరు అందుబాటులో ఉన్నప్పటికీ వానాకాలం పంటలకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటే ముందస్తు అరెస్టులతో అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని అన్నారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. జూరాలలో 8.5 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ రైతుల పొలాలకు నీరు ఎందుకు విడుదల చేయడం లేదని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. జూరాలకు వరద వచ్చిన సమయంలో నీటిని మళ్లించి నిల్వ చేసుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, శ్రీశైలానికి నీటిని తరలించడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపిందని ఆరోపించారు. దీని వల్ల తెలంగాణ రైతులకు నష్టం వాటిల్లుతోందని అన్నారు.
గద్వాల, అలంపూర్ తాగునీటి అవసరాలకు సుమారు రెండు టీఎంసీల నీరు సరిపోతుందని, మరో ఐదు టీఎంసీల నీటితో ఉమ్మడి పాలమూరు జిల్లాలో వానాకాలం పంటలను కాపాడే అవకాశం ఉందని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. అవసరమైన నీటిని రైతులకు విడుదల చేయకుండా ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందో ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పాలమూరు జిల్లాలో మిషన్ భగీరథ పథకం శ్రీశైలం జలాలపై ఆధారపడి ఉందని, గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల తాగునీటి అవసరాలను జూరాల ద్వారా తీర్చవచ్చని తెలిపారు. సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి నిర్వహణపై ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు.
కల్వకుర్తి ఎత్తిపోతల పథకం మోటార్లను నిరంతరాయంగా నడపడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోతుంటే తెలంగాణ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రస్తుత సీజన్‌లో తెలంగాణ సుమారు 18 టీఎంసీల నీటిని వినియోగించుకోగా, ఆంధ్రప్రదేశ్ 100 టీఎంసీలకు పైగా నీటిని తరలించుకుపోయిందని ఆయన పేర్కొన్నారు.
రైతులు నీరు, విద్యుత్, యూరియా అడుగుతుంటే.. కాంగ్రెస్ నాయకులు మాత్రం పార్టీలో చేరితేనే సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడం దారుణమని ఆల ఆరోపించారు. వెలికిచర్ల రైతులకు కాల్వ తవ్విస్తామని హామీ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని అన్నారు. సాగునీటి విషయంలో దేవరకద్ర ఎమ్మెల్యే అసెంబ్లీ సాక్షిగా వాస్తవ విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరంతరాయంగా సాగునీరు అందినప్పుడు, ఇప్పుడు ఎందుకు పరిస్థితి మారిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల తర్వాత కూడా గత ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను విమర్శించడమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రధాన పనిగా మారిందని విమర్శించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించాల్సిన ప్రభుత్వం రాజకీయ విమర్శలకే పరిమితమైందన్నారు.
కర్ణాటకలోనూ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున అక్కడి నుంచి తెలంగాణ వాటా నీటిని విడుదల చేయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి సాగునీటి సమస్యను వివరించి కనీసం ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయించి వానాకాలం పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.
ఇదిలా ఉండగా, జిల్లాలో విద్యుత్ సమస్యలతో రైతులు రోడ్డెక్కుతున్నారని, సాగునీరు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బహిరంగంగా ప్రస్తావిస్తున్నప్పటికీ ప్రభుత్వం పరిష్కారం చూపడం లేదని అన్నారు. రైతులను తప్పుదోవ పట్టిస్తూ భయాందోళనలకు గురిచేయడం సరికాదన్నారు.
రైతుబంధుపై ప్రభుత్వాన్ని నిలదీసిన ఆల
రైతుబంధు పథకంపై మంత్రి వాకిటి శ్రీహరి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ ఆల వెంకటేశ్వర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. రైతుబంధు రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఉపకారం కాదని, అది రైతుల హక్కుగా భావించి కేసీఆర్ ప్రభుత్వం 11 విడతల్లో రైతుబంధు అందించిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఇప్పటికే మూడు విడతల రైతుబంధు చెల్లింపులను నిలిపివేసిందని ఆరోపించారు.
"రైతులకు సాగునీరు అందే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆపదు. జూరాల నుంచి నీటిని విడుదల చేయించి పంటలను కాపాడేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తాం. రైతుల పక్షాన నిలబడి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతాం" అని ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

మెట్‌పల్లిలో ఘనంగా ఇంద్రసేన మహా గణపతి అన్నప్రసాద కార్యక్రమం

/మెట్‌పల్లి సెప్టెంబర్ 21: (మహాప్రభ)
పట్టణంలోని ప్రసిద్ధ ఇంద్ర సేన మహా గణపతి మండ పం వద్ద మహా అన్నప్రసాద కార్యక్రమం అత్యంత వైభ వంగా, కనులపండువగా ని ర్వహించబడింది. వినాయ క చవితి వేడుకల సందర్భం గా భక్తుల కొంగు బంగారమై న ఇంద్రసేన గణపతిని ద ర్శించుకునేందుకు భారీ సం ఖ్యలో భక్తులు తరలివచ్చా రు. ఈ వేడుకల్లో భాగంగా మహా అన్నప్రసాద కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సుమా రు 3,000 మందికి పైగా భ క్తులు ఈ దివ్య ప్రసాదాన్ని స్వీకరించినట్లు



నిర్వాహకు లు తెలిపారు. భక్తులందరి సహకారంతో ఈ కార్యక్ర మం దిగ్విజయంగా ముగి సింది. దేవుని కృపతో అంద రూ సుఖసంతోషాలతో ఉం డాలని ప్రార్థిస్తున్నాము అని ఉత్సవ కమిటీ సభ్యులు పే ర్కొన్నారు.అన్నప్రసాదం స్వీ కరించేందుకు మహిళలు, పి ల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజ లు ఉత్సాహంగా పాల్గొన్నా రు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు ఘనంగా చే శారు. భక్తులందరితో కూడి న ఈ వేడుక మెట్‌పల్లి పట్ట ణంలో పండుగ వాతావర ణాన్ని తలపించింది. ఈ మ హా అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాతలు అం దరికీ యూత్ అధ్యక్షులు, యూత్ సభ్యులందరూ కృ తజ్ఞతలు తెలియజేశారు.

కృతి శెట్టికి పుట్టినరోజు కానుక..

జనవరి 12 విడుదల'లో దీపుగా బేబమ్మ



కృతి శెట్టి పుట్టినరోజు సందర్భంగా 'జనవరి 12 విడుదల' చిత్రబృందం ఆమెకు ప్రత్యేక సర్‌ప్రైజ్ ఇచ్చింది. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సంక్రాంతి వినోదాత్మక చిత్రంలో కృతి శెట్టిని 'దీపు'గా పరిచయం చేస్తూ ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కృతి శెట్టి సంప్రదాయ హాఫ్ శారీలో కనిపించారు. ఊదా, గులాబీ రంగులతో కూడిన దుస్తుల్లో ఆమె ఎంతో అందంగా దర్శనమిచ్చారు. చారిత్రక కట్టడం బ్యాక్ గ్రౌండ్‌లో కనిపిస్తుండగా.. చిరునవ్వుతో కృతి శెట్టి ఇచ్చిన పోజ్ పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చింది. ఈ పోస్టర్ ద్వారా ఆమె పోషిస్తున్న పాత్ర చాలా సంప్రదాయబద్ధంగా ఉంటుందని క్లారిటీ వచ్చింది.'జనవరి 12 విడుదల' చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. విభిన్నమైన టైటిల్‌తో ఇప్పటికే ఈ సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. 'బావ బామ్మర్ది సొజన్యంతో' అనే ఆసక్తికరమైన ట్యాగ్‌లైన్ కూడా సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇటీవల వెంకటేష్, కళ్యాణ్ రామ్‌లతో రూపొందించిన హాస్యభరితమైన వీడియో ద్వారా సినిమా టైటిల్‌ను ప్రకటించారు.ఈ చిత్రంలో కీర్తి సురేష్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. వీరితో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కూడా సినిమాలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. జి.వి. ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తుండగా, సమీర్ రెడ్డి ఛాయాగ్రహణం బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటింగ్, ఏఎస్ ప్రకాశ్ ప్రొడక్షన్ డిజైన్‌ను చూసుకుంటున్నారు. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్, శ్రీమతి అర్చన, జీ స్టూడియోస్ సమర్పిస్తున్నాయి. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈ చిత్రాన్ని జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.



హీరోయిన్ నుంచి విలన్‌గా..

ఆ పాత్రకైనా రెడీ అంటున్న భాగ్యశ్రీ



పాత్ర ఎలాంటిది అన్నది ముఖ్యం కాదు.. నటనకు అవకాశం ఉంటే ఏ తరహా పాత్రనైనా పోషించడానికి సిద్ధం. అవసరమైతే విలన్‌గా కూడా నటిస్తా' అంటున్నది మరాఠీ భామ భాగ్యశ్రీబోర్సే. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను భాగ్యశ్రీ వెల్లడించింది. 'అసలు నటిని కావాలనే ఆలోచనే నాకు లేదు. బిజినెస్ మేనేజ్‌మెంట్ చదువుకున్న నేను.. అనుకోకుండా మోడలింగ్‌లో అడుగుపెట్టా. అక్కడ మంచి పేరొచ్చింది.సినిమాల్లోకి వెళితే ఇంకా ఫేమ్ వస్తుందని ఫ్రెండ్స్ చెప్పడంతో ప్రయత్నం చేశా. అనుకోకుండా అవకాశాలు వచ్చాయి. అయితే.. ప్రారంభంలోనే ఒడిదుడుకులు ఎదుర్కొన్నా. పెద్దగా ఆడకపోయినా 'కాంత' సినిమా నటిగా నాకు సంతృప్తినిచ్చింది. అందులోని నా నటనను 'మహానటి'లో కీర్తి సురేశ్ నటనతో చాలా మంది పోల్చారు. అది నాకు ఆనందాన్నిచ్చే విషయం. ఇక సక్సెస్ రుచిని చూపించిన సినిమా 'లెనిన్'. ప్రస్తుతం శివకార్తికేయన్‌తో చేస్తున్న 'సెయోన్'లో కూడా నటనకు ఆస్కారమున్న పాత్రే చేస్తున్నా' అంటూ చెప్పుకొచ్చింది భాగ్యశ్రీ బోర్సే.

ది పారడైజ్'కు సెన్సార్ షాక్..

21 కట్స్‌తో 'ఏ' సర్టిఫికెట్, ఫైనల్ రన్‌టైమ్ ఇదే



నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన అత్యంత ఆసక్తికరమైన చిత్రం 'ది పారడైజ్'. 'దసరా' తర్వాత ఈ ఇద్దరి కలయికలో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. రా అండ్ రస్టిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతున్న వేళ సెన్సార్ ప్రక్రియకు సంబంధించిన తాజా సమాచారం ఆసక్తిని రేకెత్తిస్తోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ జారీ చేసింది. అంతేకాకుండా సినిమాలోని పలు సన్నివేశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ మొత్తం 21 మార్పులు, కట్స్ సూచించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సినిమాలోని కొన్ని హింసాత్మక సన్నివేశాలు, తీవ్ర అభ్యంతరకరమైన పదజాలం, హీరో పాత్ర చేతిపై కనిపించే వివాదాస్పద టాటూపై సెన్సార్ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు సమాచారం.సెన్సార్ సూచనల మేరకు చిత్రబృందం కొన్ని హింసాత్మక సన్నివేశాలను కుదించడంతో పాటు, కొన్ని సంభాషణలను మ్యూట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే అవసరమైన హెచ్చరికలను కూడా సినిమాలో చేర్చినట్లు సమాచారం. ఈ మార్పుల అనంతరం 'ది పారడైజ్' తుది నిడివి 174 నిమిషాలుగా, అంటే 2 గంటల 54 నిమిషాలుగా ఖరారైంది. తొలుత ఈ సినిమా నిడివి 2 గంటల 49 నిమిషాలుగా ఉండేలా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రణాళిక రూపొందించారు. అయితే సెన్సార్ సూచించిన మార్పుల కారణంగా తుది నిడివిలో స్వల్ప మార్పు చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది.ఇక సెన్సార్ బోర్డు 21 కట్స్ సూచించినట్లు వస్తున్న వార్తలపై నాని అభిమానుల్లో చర్చ మొదలైంది. 'దసరా' తర్వాత నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి చేస్తున్న చిత్రం కావడంతో 'ది పారడైజ్'పై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ముఖ్యంగా రా యాక్షన్, బలమైన కథాంశం, నాని పాత్ర ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణలుగా నిలవనున్నాయని చిత్రబృందం ఇప్పటికే చెప్పుకొచ్చింది. అణచివేతకు గురైన ఓ సమాజం తమ హక్కుల కోసం తిరుగుబాటు చేసే నేపథ్యంలో ఈ పీరియాడిక్ మాస్ డ్రామాను రూపొందించినట్లు సమాచారం. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. మరోవైపు ఎలాంటి అధికారిక ట్రైలర్ విడుదల చేయకుండానే టీజర్, పాటలతో సినిమాపై భారీ ఆసక్తిని పెంచడం 'ది పారడైజ్'కు ప్రత్యేక ఆకర్షణగా మారింది. నాని కెరీర్‌లోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. తెలుగు, హిందీ, తమిళం సహా పలు భాషల్లో ఈ సినిమాను భారీ స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు

ఫోన్లు పక్కనపెట్టి మాట్లాడుకోండి..

- బంధాలపై కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల ప్రభావం మనుషుల మధ్య బంధాలపై కూడా పడుతోందని నటి కాజల్ అగర్వాల్ అభిప్రాయపడింది. ముఖ్యంగా భార్యాభర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకునేందుకు కూడా తగినంత సమయం కేటాయించకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆమె పేర్కొంది. కలిసి బయటకు వెళ్లిన సమయంలోనూ ఫోన్లలో మునిగిపోవడం వల్ల బంధాల్లో కమ్యూనికేషన్ తగ్గిపోతోందని చెప్పింది. కాజల్ అగర్వాల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను కూడా ఈ సందర్భంగా పంచుకుంది. తన భర్త గౌతమ్ కిచ్లూతో కలిసి ప్రతి వారం కనీసం ఒకరోజు డిన్నర్‌కు బయటకు వెళ్తామని ఆమె తెలిపింది. ఆ సమయంలో ఇద్దరం ఫోన్లను పక్కన పెట్టి కేవలం ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి, కలిసి సమయం గడపడానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది.ప్రస్తుతం చాలా మంది జంటలు కలిసి ఉన్నప్పటికీ ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి సమయం కేటాయించడం లేదని కాజల్ పేర్కొంది. డిన్నర్ డేట్‌కు వెళ్లినా చేతిలో ఫోన్ పట్టుకుని సోషల్ మీడియా చూస్తూ ఉండటం వల్ల పక్కనే ఉన్న వ్యక్తితోనే దూరం పెరుగుతోందని ఆమె అభిప్రాయపడింది. భార్యాభర్తల మధ్య మంచి అనుబంధం కొనసాగాలంటే ఒకరి అభిప్రాయాలను మరొకరు వినడం, మాట్లాడుకోవడం చాలా ముఖ్యమని కాజల్ సూచించింది. ఎంత బిజీగా ఉన్నప్పటికీ భాగస్వామితో కొంత సమయం గడపడం, తమ ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడం అవసరమని చెప్పింది. తన వివాహ బంధంలో తాము పాటిస్తున్న ఈ విధానం గురించి చెబుతూ.. వారానికి ఒకరోజు ఫోన్‌లకు దూరంగా కలిసి సమయం గడపడం తమకు ఉపయోగపడుతోందని కాజల్ వెల్లడించింది. డిజిటల్ ప్రపంచంలో నిరంతరం గడపడం కంటే నిజ జీవితంలో మన చుట్టూ ఉన్న వ్యక్తులతో మాట్లాడటం, వారి మాటలు వినడం ముఖ్యమనే సందేశాన్ని ఆమె ఇచ్చింది. కాజల్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చకు దారితీశాయి. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలతో పాటు సాధారణ కుటుంబాల్లోనూ స్మార్ట్‌ఫోన్లు, సోషల్ మీడియా వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆమె చెప్పిన మాటలు ఆసక్తిని కలిగిస్తున్నాయి.ఇదిలా ఉంటే.. కాజల్ అగర్వాల్ ప్రస్తుతం సినిమాలతో బిజీగా ఉంది. ఆమె నటించిన 'ది ఇండియా స్టోరీ' చిత్రం ఇటీవల ఓటీటీలోకి అందుబాటులోకి వచ్చింది. ఈ సినిమాలో కాజల్ న్యాయవాది పాత్రలో కనిపించింది. ఆహార కల్తీ, వ్యవసాయంలో పురుగుమందుల వినియోగం వంటి అంశాల చుట్టూ ఈ సినిమా కథ కొనసాగుతుంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com